


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 170 | శుక్రవారం 26- 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## ఇంటెలిజెన్స్ బ్యూరో కొత్త చీఫ్‌గా తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ అధికారి!



# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు








రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు

మూడు రాష్ట్రాల సిఎంలు కలిసి ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్

ఒకేవేదికపై డికె, చంద్రబాబు, రేవంత్



## వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

- సాయం అందిస్తామని ప్రకటన
- సాయం కోసం సిద్దంగా ఉన్నామన్న ట్రంప్

వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 మంది వరకు గాయపడ్డారని తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు. రాజధాని నగరం కరాకస్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి భవనాలు కూలిపోవడంతో.. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. దాంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.

## చంపేస్తానంటూ జర్నలిస్టులకు ఎంపీ బెదిరింపు...




ప్రశ్నించిన జర్నలిస్టులపై ఎంపీ సంజయ్ పాటిల్ ఆగ్రహం

మళ్లీ కనిపిస్తే చంపేస్తానంటూ తీవ్ర పదజాలంతో బెదిరింపులు

పాటిల్ క్షమాపణ చెప్పాలని సూచించిన ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

ఎంపీని అరెస్ట్ చేయాలంటూ ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ డిమాండ్

# అయోధ్య రామమందిరంలో నిధుల గోల్‌మాల్...

అయోధ్య రామమందిర విరాళాల్లో భారీ అవకతవకలు

హుండీ సొమ్ము కాజేసిన 8 మంది సిబ్బందిపై ఎఫ్ఐఆర్

ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

సుమారు రూ. 7.5 కోట్లు మాయమైనట్లు ప్రాథమిక అంచనా

సిట్ నివేదిక ఆధారంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ చర్యలు



## 8 మందిపై కేసు, ఆరుగురు అరెస్ట్!

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసులో ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

## వైసీపీలోని కాపు నేతలపై సోము వీర్రాజు విమర్శలు

కాపులకు టీడీపీ సముచిత గౌరవం ఇస్తోందన్న వీర్రాజు

కాపులను వైసీపీ ఓటు బ్యాంకుగా చూస్తోందని మండిపాటు

జగన్ పాలనలో కాపులకు జరిగిన అన్యాయం అందరికీ తెలుసని వ్యాఖ్య



# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభం

అందుకే వారి సంక్షేమానికి పెద్దపీట

పన్నులు ఎగవేసే వారిని పట్టుకని వసూలు చేయాలి

రవీంద్రభారతి వేదికగా బీమాపథకం ప్రారంభించిన సిఎం రేవంత్

- రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులే కీలకం
- రాష్ట్రాభివృద్ధి కోసం ఉద్యోగులు కష్టపడాలి



# వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు

39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు

నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు

ప్రాథమిక సమాచారం మేరకు 32 మంది మృతి

దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్







వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది.

# చంపేస్తానంటూ జర్నలిస్టులకు ఎంపీ బెదిరింపు...

మహారాష్ట్ర రాజకీయాల్లో మరో వివాదం రేగింది. ఇటీవల షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీ సంజయ్ దీనా పాటిల్, జర్నలిస్టులను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి. తన కుటుంబ సభ్యుల రాజకీయ విధేయతపై ప్రశ్నించినందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "మళ్లీ వస్తే చంపేస్తా" అంటూ ఆయన బెదిరించిన వీడియో వైరల్ కావడంతో రాజకీయ దుమారం చెలరేగింది. గురువారం కొందరు విలేకరులు సంజయ్ పాటిల్‌ను కలిశారు. ఆయన ఇటీవల ఉద్ధవ్ థాకరే వర్గాన్ని వీడి షిండే వర్గంలో చేరగా, ఆయన కుమార్తె, కార్పొరేటర్ అయిన రాజుల్ పాటిల్ మాత్రం ఉద్ధవ్ వర్గంలోనే కొనసాగుతున్నారు. ఇదే విషయంపై జర్నలిస్టులు ప్రశ్నించడంతో సంజయ్ పాటిల్ సహనం కోల్పోయారు. "నా వ్యక్తిగత విషయాలతో మీకేం పని? మళ్లీ నా వద్దకు వస్తే చంపేస్తా" అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టారు. పాటిల్ వ్యాఖ్యలు ఎవరినైనా బాధించి ఉంటే క్షమాపణ చెప్పాలని ఆయనకు సూచించినట్లు తెలిపారు. ప్రత్యర్థి వర్గం కావాలని కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని దాడులుచేస్తున్నందునే పాటిల్ అలా స్పందించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. కాగా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ, ఎవరిని బెదిరించినా అది తప్పేనని, ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకున్నాక స్పందిస్తానని వెల్లడించారు. మరోవైపు ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ స్పందిస్తూ, గతంలోనూ పాటిల్ "బాంబులు వేస్తా", "ఐదుగురిని చంపాను" వంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఆయనపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ ముంబై పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు.

# అయోధ్య రామమందిరంలో నిధుల గోల్‌మాల్..

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అందజేసిన ఫిర్యాదు మేరకు గురువారం రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది.ట్రస్ట్ సభ్యుడు కృష్ణ మోహన్ ఫిర్యాదు ప్రకారం, ఆలయం విరాళాల పెట్టెల్లోని నగదును లెక్కించే సిబ్బంది కుట్రపూరితంగా నిధులను పక్కదారి పట్టించారు. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నిందితుల్లో ఆలయ ఉద్యోగులైన అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, అవినాశ్ శుక్లా తదితరులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ. 7 కోట్ల నుంచి రూ. 7.5 కోట్ల మేర నిధులు అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. నిందితుల నుంచి పోలీసులు కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. విరాళాల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, ఆలయ ట్రస్ట్ విజ్ఞప్తి మేరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఈ బృందం ఇటీవలే ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు తన ప్రాథమిక నివేదికను సమర్పించింది. ఆ నివేదికలోని ముఖ్యాంశాల ఆధారంగానే పోలీసులు తాజా చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ స్పందిస్తూ, భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం మహా పాపమని విమర్శించారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ఇతర విపక్షాలు ఈ కేసుపై పారదర్శక విచారణ జరపాలని, అవసరమైతే సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, దర్యాప్తు ప్రక్రియ కొనసాగుతున్నందున రాజకీయ నాయకులు అనవసర వ్యాఖ్యలు చేయవద్దని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ రూ.1 కోటి ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంలో ఉద్యోగులదే కీలకపాత్ర అని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బీమా పథకాన్ని గురువారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, ప్రమాద బీమా పథకాన్ని తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించామన్నారు. 45 మంది కార్మికుల కుటుంబాలకు బీమా సాయం అందించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని, ఉద్యోగుల సమస్యలు, వారి అవసరాలు తనకు బాగా తెలుసని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది అందరికీ భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. తాను దొరను కాదని, ప్రజల మధ్య నుంచి ఎదిగిన వ్యక్తినని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. మంత్రివర్గానికీ తానే మేస్త్రీ అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరు అవహేళన చేసినా పట్టించుకోనని, రేవంతన్నగా పిలిపించుకోవడమే తనకు ఇష్టమని చెప్పారు. పదవులు, హోదాలు మారొచ్చుగానీ ప్రజలతో తన అనుబంధం ఎప్పటికీ మారదని స్పష్టం చేశారు. అలాగే గత పాలనలో ఉద్యోగులకు ప్రతి నెల 10వ తేదీ వరకు కూడా జీతాలు అందని పరిస్థితి ఉండేదని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి 1 నుంచి ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగులు ప్రమాదంలో చనిపోతే కోటిన్నర బీమా ఇస్తామని ప్రకటించిన సీఎం.. ఆదిశగా ముందడుగు వేశారు. బ్యాంకులను ఒప్పించి బీమా ఎంఓయూపై సంతకం చేశారు. ఈ బీమాతో 15 లక్షల మంది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. పెన్షనర్లు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా ఈ బీమా వర్తించనుంది. తొలుత సింగరేణి సంస్థలో ఈ బీమాను ప్రారంభించారు. ఇప్పటికే 45 మంది సింగరేణి కార్మికులు చనిపోతే కోటిన్నర బీమా చెల్లించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులకు కోటిన్నర బీమా అమలులో డిప్యూటీసీఎం భట్టి కృషి ఎంతో ఉందన్నారు. ఉద్యోగులంతా ప్రభుత్వంలో కుటుంబ సభ్యులు.. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తొలుత ఈ బీమా అమలుపై అనేక సందేహాలున్నా.. తర్వాత ఉద్యోగులకు సంక్షేమమే లక్ష్యంగా ఎంతో కసరత్తు చేశామన్నారు. బ్యాంకర్లను ఒప్పించి ఈ బీమాను కల్పించామన్నారు సీఎం. మరోవైపు విమాన ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగులకు రూ.3కోట్ల బీమా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఉద్యోగులు నడుం బిగించాలని సీఎం పిలుపునిచ్చారు. ఉద్యోగులంతా రోజుకు ఒక గంట అదనంగా పని చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కొందరు పన్నులు కట్టకుండా తప్పించుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ట్యాక్స్ బకాయిలను కఠినంగా వసూలు చేయడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. గత ప్రభుత్వ తీరుపై ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత పాలకులు అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, గతంలో 11 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.5 శాతానికి తగ్గించగలిగామని వివరించారు. రాష్ట్రంలో తాము చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం మండిపడ్డారు. 'మూసీ నది పునరుజ్జీవనం చేద్దామంటే నా కాళ్లలో కట్టెలు పెడుతున్నారు. రీజనల్ రింగ్ రోడ్డు చేపడితే తప్పా? మెట్రో విస్తరణ చేద్దామన్నా, ఆర్‌ఆర్‌ఆర్ తెస్తామన్నా వద్దే వద్దని అడ్డుపడుతున్నారు. తమకు ఓట్లు వేయని ప్రజలు ఉంటే ఏంది, పోతే ఏంది అనే రీతిలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు' అని రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు.



# ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం !

ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతాలకుతలం అయ్యింది. సునీమా వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేవాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానా తను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేడడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రణసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హర్మోజ్ తెరుచుకోవడం తో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి. అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్-ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్-ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ట స్థాయి. 2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత గ్గి÷నైరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

# పశ్చిమాసియాలో నెలకొంటున్న శాంతి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో చమురు రవాణాకు జీవనాడి అయిన హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలు వేగవంతం అవుతున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో గత కొన్ని రోజులుగా చమురు ధరలు భారీగా దిగొస్తున్నాయి. తాజాగా బ్రెంట్ క్రూడ్ ధర అమెరికా-ఇరాన్ యుద్ధం ముందు స్థితికి పడిపోవడం ఊరటనిస్తోంది. గురువారం ఉదయం బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.28 డాలర్లకు పడిపోయింది. క్రితం సెషన్‌తో పోలిస్తే దీని ధర 4శాతం మేర తగ్గడం గమనార్హం. ఇక, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడాయిల్ ధర 1.69శాతం తగ్గి బ్యారెల్‌కు 69.15 డాలర్లు పలికింది. ఇటీవలి కాలంలో దీని ధర 70 డాలర్ల దిగువకు చేరడం ఇదే తొలిసారి. గడిచిన 24 గంటల్లో హర్మూజ్ జలసంధి మీదుగా కనీసం 2 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా అయినట్లు అమెరికా ఇంధన మంత్రిత్వశాఖ వెల్లడించింది. రాబోయే కొన్ని వారాల్లోనే ఈ జలమార్గంలో చమురు రవాణా యుద్ధం మునుపటి స్థాయికి పెరుగుతుందని అంచనా వేసింది. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి. అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3996 డాలర్లకు చేరింది. వెండి (ధర 57.35 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. దీంతో హైదరాబాద్ విపణిలో గురువారం ఉదయం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1.44లక్షలు పలికింది. కిలో వెండి ధర రూ.2.22లక్షలకు దిగొచ్చింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్ ధర 1.41లక్షలు (10 గ్రాములకు), వెండి ఫ్యూచర్ ధర రూ.2.13లక్షలుగా (కిలోకు) ట్రేడ్ అవుతోంది. మరోవైపు, దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కూడా గురువారం లాభాల్లో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలకు తోడు.. దేశీయంగా బ్యాంకింగ్, స్థిరాస్తి రంగ సూచీల్లో కొనుగోళ్లు సూచీలకు మద్దతుగా నిలిచాయి. దీంతో ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ 511.62 పాయింట్లు పెరిగి 77,502 వద్ద, నిఫ్టీ 150 పాయింట్ల లాభంతో 24,172 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 22 పైసలు పెరిగి 94.33 వద్ద కొనసాగుతోంది.

## నల్లగొండలో నలుగురి అనుమానాస్పద మృతి కేసు

జిల్లా కేంద్రంలోని తెలంగాణ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురి అనుమానాస్పద మృతి కేసు కీలక మలుపు తిరిగింది. భార్యాభర్తలు మహ్మద్ సుల్తాన్(45), హసీనా(38), కుమారుడు ముజామిల్(20), కూతురు అఫోర(14)ను నిందితులు విచక్షణారహితంగా హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. సుపారీ గ్యాంగ్‌లోని ఆరుగురు సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకొని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్టు సమాచారం. కుటుంబ గొడవలు, ఆస్తి తగాదాలే హత్యలకు కారణంగా భావిస్తున్నారు. ఈనెల 22న హత్యలు జరగ్గా.. ఘటనాస్థలిలో ఏ ఒక్క ఆధారం లభ్యం కాకపోయినప్పటికీ పోలీసులు తీవ్రంగా శ్రమించి .. సుపారీ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. పదునైన ఆయుధంతో దాడిచేసి హత్య చేసినట్లు ఫోరెన్సిక్ నివేదికలో తేలిందని పోలీసులు తెలిపారు. నగరంలోని ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగులు విక్రయించే వ్యాపారం చేస్తున్నారు. దంపతుల మధ్య కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. మద్యం తాగి తరచూ ఇంటికి వచ్చి సుల్తాన్ గొడవ పెట్టుకునేవారని స్థానికులు చెబుతున్నారు. వీరి కుమారుడు ముజామిల్ ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. హసీనా ఓ ప్రైవేటుపాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కుమార్తె అఫోర ఇదే పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది.

# వైసీపీలోని కాపు నేతలపై సోము వీర్రాజు విమర్శలు

కాపు సామాజికవర్గానికి టీడీపీ సముచిత గౌరవం ఇస్తూ రాజకీయంగా ఉన్నత అవకాశాలు కల్పిస్తుంటే... వైసీపీ మాత్రం వారిని కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో కాపులకు జరిగిన అన్యాయం ఏంటో, వారికి దక్కిన గౌరవం ఎంతో రాష్ట్ర ప్రజలందరికీ బాగా తెలుసంటూ చురకలంటించారు. ప్రతి చిన్న రాజకీయ అవసరానికి కాపులను అస్త్రంగా వాడుకునే సంప్రదాయాన్ని వైసీపీ ఇకనైనా మానుకోవాలని వీర్రాజు హితవు పలికారు. వైసీపీలో ఉన్న కాపు నేతలకు అన్ని విషయాలు తెలిసినప్పటికీ... ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

# వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు

మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మరోవైపు వెనెజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూలిపోయింది. దీంతో విమానాశ్రయంలోని టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది. కొంతమంది ప్రయాణికులు తమ లగేజీ పట్టుకుని ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. మరికొంతమంది లోపలే ఓ ఫుడ్ కౌంటర్ వద్ద ఆశ్రయం పొందారు. మొత్తం దుమ్ముతో నిండిపోతున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అక్కడే ఉండిపోయారు. తీరప్రాంత నగరమైన లా గువైరాకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. వరుస భూకంపాలతో కూలిపోయిన భవనాలు, గాలిలోని దుమ్ము, నిర్మానుష్యంగా మారిన రహదారులు ఆ వీడియోలో కనిపించాయి. వెనెజువెలా రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం జరిగింది. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేసిన దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి. మరో వీడియోలో ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కల ప్రాణాలు కాపాడిన దృశ్యాలు కనిపించాయి. కూలిపోయిన తమ ఇంటి నుంచి అతి కష్టం మీద కుటుంబ సభ్యులను కాపాడుకున్నాడు బాధితుడు. ఆ తర్వాత తన రెండు కుక్కలనూ ప్రాణాలతో బయటకు తీసుకువచ్చాడు. ఇలాంటి అనేక వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. మరోవైపు జంట భూకంపాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కూడా ప్రజలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం

ఈ విపత్తు సమయంలో ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ఆపన్నహస్తం సాచాయి. వెనెజువెలా ప్రకృతి విలయంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ దేశానికి అండగా ఉంటామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. సహాయసహకారాలు అందిస్తామని ప్రకటించారు. వెనెజువెలా ప్రజలకు సహాయం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్‌లో పోస్టు పెట్టారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వెనెజువెలా ప్రజలను గొప్ప స్నేహితులుగా అభివర్ణించారు. ఇప్పటికే సహాయక బృందాలను మోహరించామని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో వెల్లడించారు.

# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు

కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పిల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభిండం విశేషం. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి సీఆర్ పాటిల్‌తో పాటు ఆయా రాష్ట్రాల మంత్రులు, అధికారులు, పార్టీల కార్యకర్తలు హాజరయ్యారు. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం విజయనగర జిల్లా హోసపేటలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు వెళ్లారు. అంతకుముందు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లోని ఆడిటోరియంలో భేటీ అయ్యారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. తొలుత చంద్రబాబు, డీకే శివకుమార్ భేటీ అవ్వగా.. సమావేశానికి రేవంత్ రెడ్డి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. అనంతరం ముగ్గురు సీఎంలు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నీటి సమస్యలపై కీలక చర్చలు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి గేట్ల ప్రారంభోత్సవానికి వెళ్లారు.

# రాష్ట్రపతితో హోంమంత్రి అమిత్ షా భేటీ

## మంత్రివర్గ విస్తరణపై జోరందుకున్న ఊహాగానాలు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తాజాగా భేటీ అయ్యారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోదీ రాష్ట్రపతిని కలిశారు. ఈ నేపథ్యంలో నేడు అమిత్ షా కూడా రాష్ట్రపతితో భేటీ కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ ఖాయమన్న టాక్ ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తోంది. జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టుల రాజ్యసభ పదవీకాలం ముగియడంతో కేంద్ర కేబినెట్‌లో ఖాళీలు ఏర్పడ్డాయి. మరోవైపు, కేంద్ర మంత్రులుగా ఉన్న కొందరు సీనియర్ నేతలకు రాష్ట్రాల పార్టీ అధ్యక్ష బాధ్యతలను బీజేపీ అప్పగించింది. ఈ నేపథ్యంలో వీరు త్వరలోనే మంత్రి పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక రాబోయే పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, సామాజిక సమీకరణల ఆధారంగా కొత్త వారికి కేబినెట్‌లో చోటుదక్కే అవకాశం ఉంది. శివసేన (షిండే వర్గం), జేడీయూ వంటి కూటమి పక్షాల నుంచి అదనపు మంత్రి పదవుల కోసం కేంద్రంపై ఒత్తిడి పెరుగుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల లోపే కేబినెట్ విస్తరణ ప్రక్రియను పూర్తి చేసేలా మోదీ-షా ద్వయం కసరత్తు చేస్తునట్టు సమాచారం. జులై 20 వ తేదీ తరువాత పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

# రెండు చుక్కలతో.. నిండు నూరేళ్ళ రక్ష!





**జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**పల్స్ పోలియోను ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలి**

**జూన్ 28న బూత్ లెవెల్, 29, 30వ తేదీల్లో ఇంటింటికీ తిరుగుతూ పల్స్ పోలియో కార్యక్రమం**

**జిల్లా వ్యాప్తంగా 2404 బూత్ లు సిద్ధం**

**కడప, జూన్ 24 :** రెండు చుక్కలతో.. నిండు నూరేళ్ళ రక్ష అని.. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. ఈ నెల 28వ తేదీన నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా.. జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియో ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..** ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూలన వంద శాతం సాధ్యం అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యల ద్వారా.. దేశ వ్యాప్తంగానే కాకుండా.. జిల్లాలో కూడా పోలియోను పూర్తి స్థాయిలో నిర్మూలించగలిగామన్నారు. పోలియో వైరస్ ప్రభావం ప్రస్తుతం మన చుట్టూ లేకపోయినప్పటికీ.. ముందస్తుగా ప్రతి ఒక్కబిడ్డను పోలియో నుండి రక్షించుకోవడం మన బాధ్యత అన్నారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అన్న నినాదాన్ని సమాజంలో విస్తృత పరచడంలో జిల్లా ప్రజారోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆశ, సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంపై విస్తృత ప్రచారం భాగంగా.. మీడియా కూడా తన వంతు బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల 2,28,207 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 40 మండలాలు, 57 పల్స్ పోలియో ప్రణాళిక విభాగాల పరిధిలో మొత్తం 2,404 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వీటిలో 2,315 స్థిర కేంద్రాలు, 57 మొబైల్ కేంద్రాలు, 32 రవాణా కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణ కోసం 9,438 మంది టీకా సిబ్బంది, 232 మంది పర్యవేక్షకులు, 232 వాహనాలను వినియోగిస్తున్నామని తెలిపారు. చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా 4.20 లక్షల మోతాదుల పోలియో టీకాను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 197 డేంజర్ ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి, అక్కడ నివసిస్తున్న 1,425 మంది ఐదేళ్లలోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గత విడతలో జిల్లాలో 100.03 శాతం లక్ష్య సాధన నమోదైందని, ఈసారి కూడా అదే స్థాయిలో విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం పోలియో మహమ్మారి ప్రభావం అంతగా లేనప్పటికీ.. కొన్ని ఊహించని సందర్భాల్లో వైరస్ సంక్రమణ జరిగే అవకాశం ఉన్నందున మనమందరం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బూత్ లతో పాటు మున్సిపాలిటీల్లోని వార్డుల్లో, గ్రామాల్లో, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, వలస కూలీలు ఉన్న చోట, పబ్లిక్ అధికంగా ఉన్నచోట పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. జూన్ 28వ తేదీన మొబైల్ టీముల ద్వారా 29, 30వ తేదీల్లో ఇంటింటికీ వెళ్లి వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు.. ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు పల్స్ పోలియో ప్రక్రియ నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ మూడు రోజులను ప్రతిఒక్కరూ అత్యంత బాధ్యతగా తీసుకుని భవిష్యత్తు తరాలకు సంపూర్ణ ఆరోగ్యకర పౌరులను అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి జాతీయ పోలియో గోడ పత్రికను విడుదల చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్ము నైజేషన్ అధికారి డా. రవిబాబు, ఐసీడీఎస్ పీడి రమాదేవి, ఆర్డీవో ప్రసాద్, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, రైల్వే, ఆర్టీసీ, ఐఎంఏ సభ్యులు, సంబంధిత టాస్కోర్స్ కమిటీ సభ్యులు, సంబందిత శాఖల అధికారులు, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి




**నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టు పార్టీ శిక్షణా తరగతులకు ఆదరించి ప్రజలు ఆర్థిక హ ర్థిక సహకారం అందించండి కూటమి ప్రభుత్వం పై నిరంతరం నిలదీసే ఎర్రజెండా పార్టీ సిపిఐ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి**

**బద్వేల్ జూన్ 25నంది పత్రిక :** సుదీర్ఘ సమరశీల పోరాటాల చరిత్ర ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) కడప జిల్లా రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు జూలై 18 నుంచి 20 వరకు మూడు రోజులపాటు బద్వేల్ పట్టణ కేంద్రంలో జరుప తలపెట్టినామని ఈ శిక్షణ తరగతులకు ప్రజల యొక్క మద్దతు సహకారం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విజ్ఞప్తి చేశారు గురువారం పార్టీ కార్యాలయం జేబీ భవనం నందు తర్వాత శిక్షణతరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యలే పరమావధిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు ఏవచ్చిన వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తూ సమరశీల పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతున్న 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని ముందుకు సాగుతున్న సిపిఐ శ్రేణులను ఇంకా నిష్ణాతులైన కార్యకర్తలుగా నాయకులుగా తయారు చేయడానికి తర్ఫీదు ఇవ్వడానికి ఈ క్లాసులు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా మూడు రోజులపాటు అనేకమంది మేధావులు ప్రొఫెసర్లు తోపాటు సిపిఐ జాతీయ రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందని ఆయన తెలిపారు కడప జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిశ్రమలు నెలకొల్పాలని ప్రధానంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమ కోసం అవిశ్రాంతంగా సిపిఐ పోరాటం చేస్తున్నదని శిలాఫలకాలతో ప్రారంభోత్సవంలో సాగుతున్న కడప ఉక్కు పరిశ్రమ టిడిపి అధినేత చంద్రబాబు గారు కడపలో జరిగిన మహానాడు సందర్భంగా వంద రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పినప్పటికీ జె ఎస్ డబ్ల్యూ కంపెనీ కనీసం ఒక రాయి కూడా పెట్టలేదన్నారు నిత్యం కరువు వలసలతో ఆత్మహత్యలతో బాధపడుతున్న కరువు సీమకు కృష్ణా జలాలు ఇవ్వాలని పెండింగ్ ప్రాజెక్టులైన గాలేరు నగరి హంద్రీనీవా తెలుగంగ చేసే కెనాల్ లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఈ జిల్లాలో రైతాంగానికి ప్రజానీకానికి సాగు తాగునీరు అందుతాయని వాటికోసం పాలక ప్రభుత్వాలు ఆలోచించడం లేదని మాటలు కోటలు దాటుతున్న కాలు గడప దాటడం లేదని రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం ఏదో సాధించినట్టు జబ్బలు చరుచుకుంటూ విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అన్నారు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని గంజాయి ల్యాండ్ సాండ్ మాఫియా విపరీతంగా పెరిగిందన్నారు రాష్ట్ర కుటుంబంలో పేరుకే మంత్రులు తప్ప పెత్తనం అంతా చిన్న బాస్ చేతిలోనే నడుస్తున్నదని అందుకే వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదని ఆయన విమర్శించారు బద్వేల్ నియోజకవర్గం లో పేరుకు ఏమో సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ఉన్నప్పటికీ స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు దొరకటం లేదన్నారు బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ పంట కాలువలు పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు అందిస్తే నియోజకవర్గం అంతా సస్యశ్యామలంగా మారుతుందని బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ కోసం దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేస్తున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు నిధులు కేటాయించడంలో అల సత్వం వహిస్తున్నారు అన్నారు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బంజరు భూములకు కొండలు గుట్టలకు రక్షణ కరువైందని వేల ఎకరాల ప్రభుత్వ భూములు నియోజకవర్గంలో ఉన్నప్పటికీ దళితులకు వ్యవసాయ కూలీలకు దక్కడం లేదన్నారు అందుకే రాబోయే రోజుల్లో ప్రజానీకం సమస్యలపై గొంతెత్తి ఉద్యమాలు నిర్వహించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శాఖ కార్యదర్శి ప్రజాసంఘాల బాధ్యులకు ఈ శిక్షణను ఇస్తున్నామని కమ్యూనిస్టు పార్టీని ఆదరించి ప్రజలు వితోదికంగా వారి ఆర్థిక హర్థిక సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఎన్ విజయలక్ష్మి ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా సహాయ కార్యదర్శిలు పి వి రమణ,ఇమ్మానియేల్ కార్యవర్గ సభ్యులు పడకే వెంకటరమణ రవికుమార్ పెంచలయ్య విజయమ్మ కేశవ చెన్నయ్య ప్రసాదు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బస్సును ఢీకొన్న కారు.. మహిళకు గాయాలు

**ఖాజీపేట టోల్‌గేట్ వద్ద ఘటన**





**కడప నంది పత్రిక ప్రతినిధి** ఖాజీపేట మండలంలోని టోల్‌గేట్ వద్ద కారు అదుపుతప్పి బస్సును ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఓ మహిళ గాయపడినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు, గాయపడిన మహిళ వివరాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ కలిసిన వైసీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి... సుబ్బరాయుడు యాదవ్



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి జూన్ 24** పులివెందుల క్యాంప్ ఆఫీస్ లో కలిసిన వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ డెడ్ బుక్ రాజ్యాంగం గురించి వైసిపి కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసుల గురించి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి వివరించిన వైఎస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ కాజీపేట మండల బీసీ సెల్ కార్యదర్శి బత్తల నాగమల్లేష్ యాదవ్.

# శాంతి కమిటీ సమావేశం



**ఖాజీపేట నంది పత్రిక పత్రిక ప్రతినిధి** వైయస్సార్ కడప జిల్లా కాజీపేట మండలం కాజీపేట మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో మొహరం పండుగ సందర్భంగా ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మతాలకతీతంగా పండుగ జరుపుకోవాలని కాజీపేట సిఐ వంశీధర్ శాంతి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా సిఐ వంశీధర్ మాట్లాడుతూ కడప ఎస్పీ ఆదేశాల మేరకు శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి మండల ప్రజలందరూ శాంతితో వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు.

# రెడ్యం వారి కళ్యాణ వేడుకల్లో రెడ్యం కుటుంబం.



**కడప నంది పత్రిక ప్రతినిధి** ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన మా సమీప బంధువులు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి జేష్ట పుత్రుడు చి॥శ్రీకాంత్ రెడ్డి, చి॥ల॥సౌ॥సాయి సబిత.... రెడ్యం శ్రీనివాసులు రెడ్డి కనిష్ట పుత్రుడు చి॥వెంకట అఖిల్ కుమార్ రెడ్డి, చి॥ల॥సౌ॥భారతి రెడ్డిల కళ్యాణ వేడుకలు చెన్నూరు లోని ఎన్.బి.ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో, వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రెడ్యం లక్ష్మీ ప్రసన్న, కుమారుడు రెడ్యశీ వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులు కలకాలం చూడముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలు చల్లి దీవించారు.

## మొహరం పండగ సందర్భంగా కడపలో డిఎస్పీ కార్యాలయం ప్లీజ్ కమిటీ సమావేశం...



**నంది ప్రతినిధి, జూన్ 25, వైయస్సార్ కడప జిల్లా..** మొహరం పండగ నేపథ్యంలో కడప డిఎస్పీ కార్యాలయం కమిటీ సమావేశం. శుక్రవారం జరుగుతున్న మొహరం పండుగ మీ పద్యం కడప జిల్లా ఎస్పీ లచ్చికెట్ల విశ్వనాథ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు కడప ఇంచార్జ్ డిఎస్పి ఈ బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని మత పెద్దలకు గురువారం కడప డిఎస్పి కార్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడప డిఎస్పి ఈ బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ, మతసామరస్యానికి ప్రతి అయిన కడప నగరంలో మొహరం ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని. ఈ కార్యక్రమంలో కడప టూ టౌన్ సిఐ శ్రీహరి, కమాండ్ అండ్ కంట్రోల్ సిఐ పురుషోత్తం రాజు, హిందూ ముస్లిం మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ కు సహకారం అందిద్దాం ఓటు హక్కును కాపాడుకుందాం.

ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సిర్) కార్యక్రమానికి ప్రజలు సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. పెద్దముప్పారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 3/267 పోలింగ్ బూత్ కేంద్రంలో అంగన్‌వాడీ-1 టీచర్ శ్రీమతి అనుమాండ్ల రమాదేవి ఆధ్వర్యంలో సిర్ ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మహబూబాబాద్ జిల్లా ఈసీ సభ్యుడు ఎడ్ల శ్రీను, గ్రామ పార్టీ నాయకుడు ఎర్ర రామ్, గ్రామ విఆర్ఏ ధర్మారపు చిరంజీవి పాల్గొని ఫారాల సమర్పణ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కును కాపాడుకోవాలని వారు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ సిర్ కార్యక్రమంలో భాగస్వాములై ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# పల్స్ పోలియో పై సమీక్షా సమావేశం



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 25** : సమిష్టి కృషితో అలసిపోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైద్యాధికారి దినేష్ బాబు పేర్కొన్నారు. ఈనెల 28న జరిగే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో వైద్యాధికారి దినేష్ బాబు గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 20 బూత్ లు 40 బృందాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి బూత్ లో నలుగురు టీం సభ్యులు ఉంటారని తెలిపారు. ఈనెల 28న ఆదివారం పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, మంగళవారం ఇంటింటా సర్వే చేసి మార్కింగ్ వేస్తూ పోలియో చుక్కలు వేసుకో ని పిల్లలకు పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని తెలిపారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3654 మంది పిల్లలు ఉన్నారని, బూత్ నందు వంద శాతం పిల్లలకు పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వైద్యాధికారి దినేష్ బాబుతోపాటు మహిళా వైద్యాధికారి హేమంత సమీరా, ఎం పి హెచ్ ఈ ఓ వెంకటరమణ, ఆరోగ్య పర్యవేక్షకులు విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల పంట రుణాలను రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి



**నంద్యాల ప్రతినిధి. జూన్ 25 . (నంది పత్రిక ):** నంద్యాల స్వామి రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో చలో విజయవాడ ధర్నా కార్యక్రమం విజయవంతం కొరకు కరపత్రాలు విడుదల చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు సుశీలమ్మలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి రైతులు ఆర్థికంగా పెట్టిన పెట్టుబడులు దక్కక పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఆదుకొనుటకు ఈనెల 30వ తారీఖున విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమానికి తరలి రావాలని రైతులు కౌలు రైతులు సోదరులకు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానమైన తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రంలో రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేసి ఆత్మహత్యల నుంచి రహితంగానే కాపాడాలి. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసును అనుసరించి సమగ్ర ఉత్పత్తి వ్యవసాయానికి 50% అవుదనంగా ( సి2+50%) అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి. ఇటీవల పెరిగిన ఎరువులు. పురుగుమందులు. విత్తనాలు . పెట్రోల్. డీజిల్. వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గించాలి. ఆర్బిఐ నిబంధన ప్రకారం ఎలాంటి హామీలు లేకుండా కౌలు రైతులకు రెండు లక్షల వరకు పంట రుణాలు మంజూరు చేయాలి. ఎన్నికల హామీ ప్రకారం కూటమి ప్రవృతం కౌలు రైతులకు సులభరతంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలి. మొదటి ఏడాది ( 24- 25) బకాయిలు రూ 10.716 కోట్లు కవులు రైతులకు (కౌలు రైతులకు రెండు సంవత్సరాల బకాయిలు) చెల్లించాల్సిన రూ 3.200 కోట్లు తక్షణమే విడుదల చేయాలి ప్రస్తుత సీజన్ నుండి ఈ సాయాన్ని 20వేల నుండి 50 వేల వరకు పెంచి ఒకే విడతలో ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల పంట రుణాల వడ్డీ రాయితీ బకాయిలను (రూ 500) రైతుల ఖాతాల్లో జమ చేయాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి. వ్యవసాయ సంక్షోభం వలన అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతుకు కుటుంబానికి ఒక్కొక్కరికి ఏడు లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా తక్షణమే చెల్లించాలి. బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ హామీ ప్రకారం ధరల వ్యత్యాశ పథకం కింద ఎకరానికి 21 వేల చొప్పున చెల్లించాలి. జిల్లాలో అనేక మంది రైతుల వద్ద ఉన్న జొన్నలను వెంటనే కొనుగోలు చేయాలి. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై సమరభేరి ముగిద్దాం జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్ వద్దకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ గోకారి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

**5 ఏళ్లలోపు చిన్నారులందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలి**

**నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.రఘు**



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు నగరంలోని కొత్తపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.రఘు మాట్లాడుతూ.. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను రక్షించేందుకు పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కర్నూలు నగరంలోని 229 పోలియో బూత్‌ల పరిధిలో 82,964 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జూన్ 28న చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో పల్స్ పోలియో బృందాలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రయాణాల్లో ఉన్న చిన్నారులను బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, సంచార జాతుల నివాస ప్రాంతాలు, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు, క్వారీల వద్ద గుర్తించి వారికి కూడా పోలియో వ్యాక్సిన్ అందించాలని సూచించారు. అలాగే చిన్నారులు ఇళ్లలో, పొలాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఒక్క చిన్నారిని కూడా వదిలిపెట్టకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి వారి నిండు జీవితాన్ని కాపాడుదామని ఎంహెచ్ఓ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భార్గవి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర 23 వ రాష్ట్ర మహా సభలను జయ ప్రధం చేయండి.

**రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్లను విడుదల చేసిన రైతు సంఘం నాయకులు.**




**బేతంచెర్ల జూన్ 25 ( నందిపత్రిక ).** ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర 23 వ మహాసభలు వచ్చే జులై నెల 3,4,5 తేదీలలో ఏలూరులో జరుగ నున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాల నుండి 500 మంది రైతు ప్రతినిధులు, అఖిల భారత రైతు సంఘాల నాయకులు, ఈ మహా సభలకు హాజరవుతారు..ఎపి రైతు సంఘం ( ఎఐకెఎస్) బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్లను,ఆ సంఘం కార్యాలయంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా,రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.లంక సుబ్బరాయుడు,రైతుసంఘం బేతంచెర్ల మండల కార్యదర్శి పి.రామ మోహన్ లు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ కాలంలో దేశంలోనే మొట్ట మొదటి సారిగా, ఆంధ్ర ప్రాంతంలోని ఏలూరులో, 1893 సం.లో రైతు మహాసభ జరిగింది. 1996 లో ఆచార్య ఎన్.జి.రంగా,స్వామి సహజా నంద సరస్వతి వంటి రైతాంగ యోధుల ఆధ్వర్యంలో,అఖిల భారత కిసాన్ సభ ( ఎఐకెఎస్ ) ఏర్పడింది. బ్రిటీష్ దోపిడి,అధిక పన్నులకు వ్యతిరేకంగా, అనేక రైతాంగ ఉద్యమాలు సాగాయి. 1937-38లో ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు అమరజీవి కొమ్మారెడ్డి సత్య నారాయణ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి అమరజీవి చలసాని వాసు దేవ రావుల నాయకత్వంలో, రైతాంగాన్ని చైతన్య పరుస్తూ, ఇచ్చా పురం నుండి మద్రాసు వరకు చారిత్రాత్మక రైతు రక్షణ యాత్ర సాగింది. అమరజీవి ఉద్ధ రాజు రామం నాయకత్వంలో, కాళీ పట్నం జమిందారీ వ్యతిరేక పోరాటంతో పాటు మందస, చల్లపల్లి,మునగాల,పల్నాడు, పెదనందిపాడు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వంటి, పోరాటాలు పెద్ద ఎత్తున సాగాయి. ఫలితంగా జమీందారి,ఈనాం దారి వంటి వ్యవస్థలు రద్దయ్యాయి.రైతాంగం దోపిడి, పీడన నుండి విముక్తులయ్యారు. 1954 లో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం,రాష్ట్రం లోని రైతు ఉద్యమాల వేదికగా,అప్పటి నుండి ఇప్పటి వరకు,అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధరల కోసం,నాణ్యమైన విత్తనాలు,ఎరువుల,పురుగు మందుల కోసం, రైతుల పక్షాన పోరాటాలు చేస్తున్నది. 2026 జులై 3,4,5 వ తేదీలలో, ఏలూరులో జరిగే రాష్ట్ర మహాసభల్లో వ్యవసాయ,పారిశ్రామిక,ఉపాధి రంగాలను కాపాడుకునేందుకు తగు నిర్ణయాలు ఉంటాయని, కనుక పెద్దలు,ప్రముఖులు,రైతు శ్రేయోభిలాషులు,అన్ని పంటల రైతాంగం,వర్తక-వాణిజ్య వర్గాలు, వివిధ సంస్థలు,ఉద్యోగులు, వ్యవసాయ సంభంద అన్ని శాఖల అధికారులు,వ్యవసాయ శాస్త్ర వేత్తలు,కవులు,కళాకారులు,రచయితలు ఆందరూ ఈ మహా సభల నిర్వహణకు ఆర్థిక, హార్థిక సహకారం అందించ వలయునని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు అంబాపురం రాజేంద్ర,బి.సుమలత,గోర్లగుట్ట మైల వెంకటేశ్వర్లు,బేతంచెర్ల జె.బాలాజీ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన..

# వెలుగోడులో వైసీపీ సహాయ కేంద్రం ఏర్పాటు

**వెలుగోడు, జూన్ 25 (నంది పత్రిక):** వెలుగోడు మండలంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటర్లకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు ఫారాల విషయంలో మార్గదర్శకత్వం కల్పిస్తూ ఈ కేంద్రం సేవలు అందిస్తోంది. వెలుగోడు పట్టణ పరిధిలోని 98, 110 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు సహాయ కేంద్రాన్ని సందర్శించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఓటరు జాబితా సవరణలు, పేరు నమోదు, మార్పులు, చిరునామా సవరణలు వంటి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఇంటికీ సమాచారం చేరవేస్తూ విస్తృత ప్రచారం చేశారు. అవసరమైన ఫారాలను అందజేసి వాటిని సక్రమంగా ఎలా నింపాలనే





విషయంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. వృద్ధులు, మహిళలు, నిరక్షరాస్యులు మరియు ఇతర అవసరమైన వారికి ప్రత్యేక సహాయం అందిస్తూ ఫారాల భర్తీ ప్రక్రియను సులభతరం చేస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సూచనల మేరకు మండల వ్యాప్తంగా సహాయ కేంద్రాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో98వ బూత్ మండల యువజన అధ్యక్షుడు శంషీర్ అలీ, ఎంపీటీసీ చాంద్ బాషా, కో-ఆప్షన్ సభ్యుడు ఇలియాస్ ఖాన్, మాలి, ముల్లా రియాజ్ అహమ్మద్,సత్రాల వహీద్, ఇస్మాయిల్‌తో పాటు బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి-సిపిఎం

**నంది పత్రిక ఆత్మకూరు....** ఆత్మకూరు : కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ఎరువుల ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు . ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల, ఎరువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందర ప్రచార యాత్ర ప్రారంభించి పట్టణంలోని గరీబ్ నగర్,స్వరాజ్ నగర్,ఇందిరానగర్, మీదుగా కేజీ రోడ్డు వెంబడి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ రణధీర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ రేట్లు తక్కువ ఉన్నప్పుడు ప్రజలకు ఉపసంహరణ ఈయనటువంటి మోడీ ప్రభుత్వానికి క్రూడ్ ఆయిల్ రేట్లు పెరిగినాయని పెంచే అర్హత ఉందా అని ప్రశ్నించారు. అలాగే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం రవాణా రంగంపై భారాలు పడి నిత్యవసర వస్తువుల రేట్లు భారీగా పెరిగిపోతున్నాయని తెలిపారు. పెట్రోల్ డీజిల్ రేట్లు విధం కారణంగా పెరిగాయని చెబుతున్న నరేంద్ర మోడీ యుద్ధం రావడానికి కారణమైన ట్రంపు విధానాలను ఎందుకు బలపరుస్తున్నారని ప్రశ్నించారు. రష్యా నుండి ఆయిల్ దిగుమతి తగ్గించడం వల్లే మన పైన భారీగా భారం పెరిగిందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాపై ఒత్తిడి తేవడం మానేసి అమెరికాకు మద్దతుగా నిలవడం వల్లే యుద్ధం మరింత ముదురుతుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రధానంగా మహిళలకు నెలలకు 1500, నిరుద్యోగ భృతి ఉద్యోగాల కల్పన, ప్రజలపై వేసే బారాలను తగ్గిస్తావని చెప్పిన కూటమి నాయకులు నేడు పట్టణాలలో 14 సేవలను ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పడానికి జీవో నెంబర్ 975,673 లను




తీసుకువచ్చారని దీన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పౌర సేవలను ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమని తెలిపారు. పౌర సేవలో ప్రైవేటీకరణ జరిగితే ప్రజల పైన భారీగా భారాలు పడతాయని తెలిపారు. కావున తక్షణమే కుటుంబ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో నెంబర్ 975, 673 లని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్న బారాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జూలై 2 వ తేదీ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందర వ తేదీ జరిగే ధర్నా కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, వీరన్న, జి. నాగేశ్వరావు, దినేష్,మహమ్మద్, నూర్, ప్రతాప్,మల్లేష్,గుర్రప్ప,పాల్గొన్నారు.

## ఆత్మకూరు పట్టణ ప్రాంతంలో ఒక నక్షత్ర తాబేలు కనిపించడంతో, సమీర్ అనే వ్యక్తి వెంటనే ఇస్మాయిల్ ( సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్) వారికి సమాచారం అందించారు



**నంది పత్రిక ఆత్మకూరు.....** ఆత్మకూరు పట్టణ ప్రాంతంలో ఒక నక్షత్ర తాబేలు కనిపించడంతో, సమీర్ అనే వ్యక్తి వెంటనే ఇస్మాయిల్ ( సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్) వారికి సమాచారం అందించారు. డిప్యూటీ డైరెక్టర్, పి టి ఎన్ ఎస్ టి ఆర్ విగ్నేష్ , ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు ఆ తాబేలును వైల్డ్ లైఫ్ వెటర్నరీ డాక్టర్ . వెస్లీ గారికి సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎన్ ఎస్ టి ఆర్ విగ్నేష్ , ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ, తాబేళ్లు మరియు తాబేళ్ల జాతికి చెందిన పెంపుడు జంతువులుగా ఉంచుకోవడం చట్టవిరుద్ధం మరియు అనైతికమని తెలిపారు. ఎవరైనా ఇటువంటి వన్యప్రాణులు కనిపించినట్లయితే వెంటనే అటవీ శాఖ కు సమాచారం అందించాలని తెలిపారు.



# పచ్చిరొట్టతో భూమికి రక్ష





### శాస్త్రవేత్త మంజునాథ్

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 25:** భూమిలో సారం పెంచడానికి పచ్చి రొట్ట పైర్లు కీలక పాత్ర పోషిస్తాయని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త మంజునాథ్, డి ఆర్ సి ఏ డి చెన్నయ్య అన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలోని రైతు గురువారం రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ అధ్యక్షతన జరిగిన శిక్షణలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నైనో పరిస్థితుల్లో వరి పంటకు ప్రత్యామ్నాయంగా మినుము పెసర వంటి అపరాలు లేదా కొర్ర,సజ్జ,రాగి వంటి చిరుధాన్యాలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. భూమిలో ప్రారంభించడానికి పచ్చిరొట్ట పైర్లు కీలకపాత్ర పోషిస్తాయని, పచ్చి రొట్ట పైర్లు అయిన జీలుగ, జనుము, పిల్ల పెసర వంటి వాటిని సాగు చేయడం వల్ల నేల స్థితిలో మంచి మార్పులు వస్తాయని అన్నారు. చేనుకు చేవతోపాటు అన్నదాతలు అధిక లాభాలను పొందవచ్చునని అన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గి భూసారం పెరుగుతుందని అన్నారు. కేవలం 45 రోజుల వ్యవధిలోనే పచ్చిరొట్ట పూత దశకు చేరుకుంటుందని అన్నారు. వరి నాట్లు వేసే సమయానికి ఈ పంట అదునులోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రసాయనిక ఎరువుల వాడకం గణనీయంగా పెరగడంతో భూమి నుంచి బయటకు అవసరమైన పోషకాలు లభించడం లేదని, వీటి శాఖ వల్ల భూమికి కావాల్సిన పోషకాలు అందుతాయని దీనితో పాటు నెలలో ఉష్ణోగ్రత సమతుల్యతకు దోహదం పడుతుందని వారు సూచించారు. భూమిలో కలుపు మొక్కల నివారణ జరుగుతుందని దీనితో పాటు మొక్కలకు కావాల్సిన అన్ని పోషకాలు లభిస్తాయి అని అన్నారు. కృత్రిమంగా వాడుతున్న నత్రజని వినియోగం తగ్గి రసాయన ఎరువులు భూమి అంతర పొరలకు చేరకుండా అడ్డుకట్ట వేయవచ్చునని అన్నారు. పచ్చిరొట్ట పైర్లు సాగు చేసిన రైతులు 40 నుంచి 50 రోజుల తర్వాత దున్నుపోవాలని అన్నారు. దీనివల్ల భూమికి తగినంత సేంద్రియ పదార్థం అందుతుందని అన్నారు. లెగ్యూమ్ జాతి పచ్చురట పంటలు గాలిలోని నత్రజనిని రూపంలో సేకరించి పొలంలో కలియ దున్నతంతో భూసారాన్ని పెంచుతాయని అన్నారు. వరి పంటను సాగు చేసే ప్రతి రైతు తప్పకుండా పచ్చి రొట్ట పంటలను సాగు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మా బీటీఎం ఉమామహేశ్వరి, వ్యవసాయ విస్తరణ అధికారుల లక్ష్మయ్య,వసుంధర, నామ్ కే బాయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీ కుమార్, సౌజన్య తో పాటు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న ప్రైవేట్ స్కూల్స్ కాలేజెస్.

### ఒరిజినల్స్ ఇవ్వకపోతే 15 లక్షలు ఫైన్



**నంది పత్రిక ఆత్మకూరు.** రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి సంస్థలకు రూ.15 లక్షల జరిమానా విధిస్తామని కమిషన్ స్పష్టం చేసింది. కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజలు అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఇవి విద్యార్థుల చదువులు, ఉద్యోగావకాశాలను దెబ్బతీస్తాయి. ఇలాంటి సంస్థలకు జరిమానా, గుర్తింపు రద్దుచేసేందుకు విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేస్తామన్న కమిషన్.రూల్స్ ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు తీసుకోకూడదు. విద్యార్థులకు సమస్యలు ఉంటే 87126 27318, 08645 -274445ల లకు ఫిర్యాదు చేయవచ్చు. టోల్ ఫ్రీ నెంబర్.ఖజా. 1100 1915 జిల్లా కన్స్యూమర్ కోర్టు& జిల్లా కలెక్టర్లకు &.వ్రా. గారికి ఫిర్యాదులు చెయ్యొచ్చు.....

## 30 వేల ఎకరాలలో పండ్ల మొక్కలు.



**రుద్రవరం ప్రతినిధి జూన్ 25 (నంది పత్రిక):** మండలంలోని ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద 30 వేల ఎకరాలలో పండ్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఉపాధి ఈసీ సుబ్బన్న తెలిపారు. పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గురువారం రుద్రవరం టి లింగం దిన్నె, నరసాపురం, చందలూరు గ్రామాలలో మామిడి, కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా రుద్రవరం గ్రామానికి చెందిన లలితమ్మ అనే రైతుకు చెందిన 1.50 ఎకరాలలో మొక్కలను నాటడం జరిగిందన్నారు. మొదటిరోజు 4 గ్రామాలలో 320 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ సూపర్వైజర్ రషీద్ భాష, టెక్నికల్ అసిస్టెంట్లు రవి, రామచంద్రారెడ్డి, ప్రసాదరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లకు 5 రోజుల జైలు శిక్ష



**రుద్రవరం ప్రతినిధి జూన్ 25 (నంది పత్రిక):** రుద్రవరం మండల పరిధిలోని నల్లవాగుపల్లె సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులకు కోర్టు 5 రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 300 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ. శ్రీనివాసరావు పర్యవేక్షణలో మరియు సిరివేళ్ళ సర్కిల్ సీఐ రాము సూచనలతో, రుద్రవరం ఎస్సై జయప్ప తన సిబ్బందితో కలిసి జూన్ 24న గస్తీ నిర్వహిస్తుండగా నల్లవాగు వంక వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ. 5,770 నగదుతో పాటు 4 మోటార్ బైకులను స్వాధీనం చేసుకుని, వారిపై క్రైమ్ నెంబర్ 52/2026 తో కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం ఈరోజు (జూన్ 25) నిందితులను ఆళ్లగడ్డ స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ రవికుమార్ ఎదుట హాజరుపరచగా, వారు తమ నేరాన్ని అంగీకరించడంతో కోర్టు వారికి 5 రోజుల సాధారణ జైలు శిక్ష మరియు రూ. 300 జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## బిఎల్ఓ లు ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమరేషన్నీ పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

ఓటర్ల జాబిత ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా గురువారం ప్రారంభించిన బిఎల్ఓ లు ఇంటింటికి అందిస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తిమ్మాపూర్, ఎదులాబాదులలో జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకు ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇచ్చారని, ఒక్కొక్కరికి ఎన్ని ఎన్రోల్ మెంట్ పత్రాలు ఇస్తున్నారని, ఎన్రోల్ మెంట్ యాప్ ద్వారా ఆప్ లోడ్ చేసే ప్రక్రియను బిఎల్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరికి రెండు పత్రాలు అందజేస్తున్నామని, సెల్ ఫోన్ లో క్యూఆర్ కోడ్ ద్వారా అప్ లోడ్ చేస్తున్నామని బిఎల్ ఓలు వివరించారు. ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి, శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరి రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్‌ను సందర్శించిన డీఈఓ జనార్ధన రెడ్డి



**రుద్రవరం ప్రతినిధి జూన్ 25 (నంది పత్రిక):** జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జనార్ధన రెడ్డి రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ మరియు పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించి, విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, పరిశుభ్రత మరియు భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా పురోగతి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చేపట్టిన 'అనంత అరణ్యం' కార్యక్రమంలో భాగంగా నాటబోయే 1625 మొక్కలకు సంబంధించి తవ్వుతున్న గుంతలను పరిశీలించిన ఆయన, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దాలని సూచించిన డీఈఓ, విద్యా ప్రమాణాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు; ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగేశ్వరరావు, వార్డెన్ లక్ష్మీనరసమ్మ, స్టడీ టీచర్ ధనశ్రీ, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్.

చిన్నగూడూరు మండలంలోని మేగ్యా తండా గ్రామానికి చెందిన బాదావత్ రవి, శాంతి దంపతుల కుమార్తె అను వివాహం రాజశేఖర్‌తో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

## ఎల్‌నినో పరిస్థితులకు ముందస్తు సన్నద్ధత అవసరం రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సూచనలు




**వెలుగోడు, జూన్ 25 (నంది పత్రిక):** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు సన్నద్ధతతో పంటల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి సూచించారు. వెలుగోడు మండలం మోతుకూరు గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో రైతులకు పంటల ఎంపిక, సాగు విధానాలు, మార్కెట్ అవకాశాలు, ఎరువుల పంపిణీ సమాచారం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సాధారణంగా సాగు చేసే వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల మినుము, కంది, ప్రత్తి, ఆముదం, సోయాబీన్ వంటి ప్రత్యామ్నాయ పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పంటల సాగు ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే ఆప్ ద్వారాఎరువుల పంపిణి సకాలంలో పారదర్శకంగా జరుగుతుందని, తెలిపారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు మిషన్ వాత్సల్య స్కీమ్ స్పాన్సర్షిప్ పథకం ఒక వరం

### ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ సిడిపిఓ తేజేశ్వరీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 25 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని మండలాల మిషన్ వాత్సల్య స్కీమ్ స్పాన్సర్షిప్ పథకము ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 6 మండలాల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం - సంరక్షణ అధికారి దర్గయ్య, లీగల్ కం ప్రొఫెషన్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన లేదా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు , దివ్యాంగ పిల్లలు తల్లీ లేదా తండ్రి ఎవరో ఒకరిని కోల్పోయిన పిల్లలు ఈ పథకాన్ని అర్హులని కావున ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు ఉన్నత చదువులు అభ్యసించి వారి యొక్క లక్ష్యాలను నెరవేర్చుకోవాలని కోరారు. అలాగే ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ తేజస్వీరీ మాట్లాడుతూ ఈ పథకం లబ్ధిదారుల సంరక్షకులు పిల్లల యొక్క విద్య, ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండి వారి పిల్లలను భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలాగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవాలు



**నంది పత్రిక ఆత్మకూరు.....** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని హేమలత వడ్ల రామాపురం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. రైతులు సాగుచేసిన పంట పొలాలను సందర్శించి ఎల్ నినో ప్రభావం గురించి రైతులకు వివరించడం జరిగింది. కౌలు రైతులకు కౌలు కార్డుల ఆవశ్యకతను గురించి వివరించడం జరిగింది. ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఏపీఏఐఎంఎస్ యాప్ గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతులు మొక్కజొన్న సాగుకు బదులు వర్షాభావ పరిస్థితులను తట్టుకొనే ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఒక వారం వ్యవధిలో తేలికపాటి నెలలో 50- 60 ఎం ఎం , బరువు నేలలో 60-75 ఎం ఎం వర్షపాతం నమోదైన తర్వాత లేదా 15 - 20 సెంటీమీటర్లు లోతు నేల తడిసిన తర్వాతనే రైతులు వర్షాధార పంటలైన పత్తి , సోయా చిక్కుడు, మొక్కజొన్న, కంది ,మినుము ,పెసర పంటలను విత్తుకోవాలని తెలియజేశారు. ఎల్ నినో ప్రభావం వలన చెరువు కు నీరు వచ్చిన తర్వాత మాత్రమే వరి పంట వేసుకోవాలని సూచించారు. తక్కువ నీటి ఆధారంతో పండే పంటలైన సోయాచికుడు ,మినుము, పెసర పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రామాంజనేయులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



# ఆన్లైన్ యాప్ తో సంబంధం లేకుండా రైతులకు యూరియా అందించాలి...

## సిపిఐ (ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ

**మిడుతూర్: జూన్: 25: (నంది పత్రిక)** ఖరీఫ్ సీజన్లో రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలుఅందించాలి.ఎరువుల కోసం ఆన్లైన్ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి: సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు 50 శాతం రాయితీపై అన్ని రకాల సబ్సిడీ విత్తనాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని, యూరియా, కాంప్లెక్స్ తదితర ఎరువుల సరఫరాలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మిడుతూరు మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్ కి రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పార్టీ నాయకులు సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ఇప్పటికే ప్రారంభమై పది రోజులు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సబ్సిడీ విత్తనాలపై ఎటువంటి రాయితీప్రకటించకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. మండలంలో మొక్కజొన్న, పత్తి, మిరప, ఉల్లి, సోయాబీన్, కొర్ర, కంది తదితర పంటలను రైతులు విస్తృతంగా సాగు చేస్తున్నారని, అయితే సబ్సిడీ విత్తనాలు అందుబాటులో లేక రైతులు ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు.రైతు సేవా కేంద్రాలు ఉన్నప్పటికీ రైతులకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదని విమర్శించారు. ముఖ్యంగా యూరియా, డిఏపి వంటి ఎరువులను ఆన్లైన్ యాప్ ద్వారా మాత్రమే పొందాలనే నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. వ్యవసాయ పనులు వదిలిపెట్టి యాప్లో నమోదు, ధృవీకరణల కోసం రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల పంపిణీలో గతంలో అమలులో ఉన్న సులభమైన విధానాన్ని తిరిగి కొనసాగించాలని, ఆన్లైన్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను



ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రైతు సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి విస్తృత స్థాయిలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ మిడుతూరు మండల కార్యదర్శి మేకల చంద్రశేఖర్, నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు సామన్న, రైతు నాయకులు ఎల్లయ్య, స్వాములు, నల్లపోతుల నాగశేషులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి

## ప్రతి ఇంటికి వెళ్లి 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలి
## రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలి
## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం బ్యూరో చీఫ్ జూన్ 25, నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి జిల్లాలో నమోదు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించడంతో పాటు ఎన్రోల్మెంట్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. నరసాపురం రూరల్ మండలం లక్ష్మణేశ్వరం గ్రామం, నరసాపురం పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బీఎల్వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లకు స్వయంగా ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేశారు. ఇంటింటి సర్వే సందర్భంగా 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం ఆ గృహాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను సరిపోల్చాలని కలెక్టర్ సూచించారు. జాబితాలో ఉన్న వ్యక్తులు ఆ ఇంటిలో లేకపోతే వారు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో గుర్తించి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో సర్ ప్రక్రియలో నమోదు శాతం రాష్ట్ర స్థాయిలో ఆశించిన మేర లేదని పేర్కొన్న కలెక్టర్, రానున్న రెండు రోజుల్లో ప్రత్యేక కార్యాచరణతో పనులను వేగవంతం చేసి శాతాన్ని గణనీయంగా పెంచాలని అధికారులకు సూచించారు. జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. బీఎల్వోలు ప్రతి గృహాన్ని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలని, ఎవరూ మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇదిలా ఉండగా, నరసాపురం పట్టణ పరిధిలో సర్ ప్రక్రియ పరిశీలన సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో సరఫరా అవుతున్న తాగునీరు కలుషితంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్, స్థానికులు తీసుకొచ్చిన నీటిని అక్కడే పరిశీలించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలు అందించిన నీటిని మున్సిపల్ కమిషనర్ స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించగా, ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి ఆ నీటిని తాగి పరిశీలించారు. అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను మెరుగుపరచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఈ.నాగార్జున, ఎంపీడీవో సి.హెచ్.త్రిశూలపాణి, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక “నెల్లూరు రొట్టెల పండుగ“...!



**కడప నంది పత్రిక ప్రతినిధి** మొహర్రం పండుగ పర్వదినాలలో హిందూ ముస్లింలు కలిసి నెల్లూరు స్వర్ణాల చెరువు దగ్గర“బారాషహీద్ దర్గా“వద్ద చెరువులో వివిధ కోర్కెలు కోరుతూ, నెరవేరిన కోర్కెల కోసం మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలను ఇస్తూ పుచ్చుకుంటూ జరుపుకునే ఈ పండగను రొట్టెల పండుగ అని పిలుస్తారు.

**చరిత్ర** : 450 సంవత్సరాల క్రితం ఇస్లాం మత ప్రచారం కోసం సౌదీ అరేబియా నుంచి 12 మంది “తరఖ్ మాన్ల్“అనబడే వీరులు సంచరిస్తూ భారతదేశనికి వచ్చారు అలా పర్యటిస్తూ నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గండవరం గ్రామం వద్ద ఈ 12 మందికి ఇస్లామేతరులకు మధ్య భీకర యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో తరఖ్ మాన్ల్ అమరులైనా వీరిని బారాషాహీద్(12 మంది అమరవీరులు) అలా యుద్ధంలో అమరులైన 12 మంది మొండాలను వీరు వాహనాలుగా ఉపయోగించిన గుర్రాలు తీసుకొని వచ్చి నెల్లూరులోని స్వర్ణాల చెరువు దగ్గర (దర్గా మిట్ట ప్రాంతంలో ప్రస్తుతం దర్గా ఉండే ప్రాంతంలో) అమరులైన 12 మంది మొండేలను గుర్రాలు పడేశాయి ఆ మొండాలు కొంతకాలానికి భూమిలో కలిసి అక్కడే మట్టిలో సమాధులయ్యారు. కొన్ని సంవత్సరాల తర్వాత నెల్లూరు ప్రాంతాలను, ఆర్కాట్ నవాబు సాదాతుల్లా ఖాన్ పరిపాలిస్తూ ఉండెను ఆర్కాట్ నవాబు వేసవి విడిది కోసము నెల్లూరు ప్రాంతమైన ఉదయగిరి కోటకు బయలుదేరాను మార్గమధ్యలో నెల్లూరులోని స్వర్ణాల చెరువు మిట్ట ప్రాంతంలో ఆర్కాట్ నవాబు పరివారము, సైనికులు ఈ ప్రాంతంలో గుడారాలు ఏర్పాటు చేసుకొని రెండో రోజులపాటు అక్కడే ఉండిరి ఒకరోజు ఆర్కాట్ నవాబు భార్య ఉదయాన్నే లేచి కాలకృత్యాలను తీర్చుకోవడం కోసం స్వర్ణాల చెరువు దగ్గరికి వెళ్లెను ఈ క్రమంలో అక్కడే మిట్ట ప్రాంతంలో ఆర్కాట్ నవాబు భార్య కాలిగోటికి రాయి తగిలి గాయం అయ్యాను. కొన్ని నెలలకు గాయం మానుకపోవడంతో ఆస్థాన వైద్యులను పిలిపించి వైద్యం చేసిన గాయం మానకపోవడంతో కొంతమంది ఆస్థాన జ్యోతిష్కులను పిలిపించి వారికి జరిగిన సంఘటనలు వివరించెను తర్వాత ఆ జ్యోతిష్యులు దివ్యదృష్టితో ఆలోచించి నవాబు గారితో మీరు వేసవి విడిది కోసం ఉదయగిరి కోట బయలుదేరే సమయంలో నెల్లూరు స్వర్ణాల చెరువు దగ్గర మిట్ట ప్రాంతంలో ఈ భార్య కు కాలిగొటికి గాయమైనది ఆ ప్రాంతంలో త్రవ్వి చూడండి అని జ్యోతిష్కులు



సమాధానం చెప్పిరి అప్పుడు ఆర్కాట్ నవాబు కొంతమంది సైనికులతో వెళ్లి నెల్లూరులోని స్వర్ణాల చెరువు మిట్ట ప్రాంతంలో త్రవ్వడం ప్రారంభించారు తర్వాత కొంత సమయానికి యుద్ధంలో అమరులైన 12 మంది మొండాలు కనిపించగా ఆ 12 మంది (బారా సహిద్)అమరవీరులకు సమాధులు కట్టించి ఎరుపు రంగు గల ఒక సుందరమైన దర్గాలో దర్గా కట్టించి,దీనికి గుర్తుగా ఒక విజయ స్థూపం దర్గా మధ్యలో కట్టించెను దర్గా గోడకు అరబ్బీ అక్షరాలతో శాసనం వేయించెను. తర్వాత రొట్టెలను తయారు చేయించి నెల్లూరు ప్రాంతంలోని బీదవారికి కుల మతాలకు అతీతంగా రొట్టెలను పంచెను అప్పుడు ఆర్కాట్ నవాబు భార్యకు తగిలిన గాయం మానడంతో ప్రతి ఏటా రొట్టెల పండగను జరపడం ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుత కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలు నుండి ఈ రొట్టెల పండగను రాష్ట్ర పండుగగా జరుపుతూ వస్తుంది.

# బుక్కాపురంలో రూ.1,43,800 విలువచేసే 3.7 తన్నుల ఎరువులు అమ్మకాలు నిలుపుదల

## అనుమతులు ఉన్న ఎరువులు మరియు పురుగుమందులు మాత్రమే అమ్మాలి ఏవో నాగేశ్వర్ రెడ్డి

**మహానంది జూన్ 25 (నంది పత్రిక):-** ఎరువులు మరియు పురుగుమందులు అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని ఏవో నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో విజిలెన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. శ్రీ మహానందీశ్వర ఏజెన్సీస్ ఎరువులు మరియు పురుగుమందుల దుకాణంలో రిజిస్టర్ లో నిల్వలకు, భౌతిక నిల్వలకు తేడాలు



ఉన్నందున రూ.1,43,800 విలువచేసే 3.7 తన్నుల ఎరువులు అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని, అనుమతులు ఉన్న ఎరువులు, పురుగుమందులు మాత్రమే అమ్మాలన్నారు.అనుమతులు ఉన్న ఎరువులను మాత్రమే అమ్మాలన్నారు.ఎప్పటికప్పుడు ఫారం ఓ లను లైసెన్స్ లో ఇంక్లూడ్ చేసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్ లో నిల్వలకు, భౌతికంగా ఉన్న నిలువలకు, ఈపాస్ మిషన్ నిల్వలకు మరియు ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో ఉన్న నిల్వలకు అన్ని సమానంగా ఉండాలని హెచ్చరించారు. డీలర్లు అందరూ ఏపీఎఐఎంఎస్ యాప్ ద్వారా మాత్రమే ఎరువులను అమ్మాలని తెలిపారు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా మరియు డిఏపి



ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా తమకు కావలసిన యూరియా మరియు డిఏపి ఎరువులను కొనుగోలు చేయవచ్చునని తెలియజేశారు.

# లాలూ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి



**చాగలమర్రి జూన్ 25 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలో కొలువుతీరిన లాలు స్వామిని మాజీ ఎమ్మెల్సీ కర్నూలు పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక ఫతేహాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గురువారం వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా మొహరం పండుగకు గంగులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ చాగలమర్రి గ్రామంలో మతాలకు పార్టీలకు కులాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా పూర్వకాలం నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో మొహరం పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా గంగుల కొలువుతీరిన లాలు స్వామిని దర్శించుకోగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈయన వెంట షేక్ బాబూలాల్, షబ్బీర్ అహ్మద్, వీరభద్రుడు, ముల్లా రఫీ, సోహెల్, తదితరులు ఉన్నారు.



# కార్యకర్తలే పార్టీకి సారథులు. మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి



**చాగలమర్రి జూన్ 25 నంది పత్రిక** కార్యకర్తలే వైయస్సార్సీపి రథసారధులని, కష్టించి పనిచేసిన నాయకులను పార్టీ మరువదని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగిందన్నారు. ఎప్పటికీ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రైతుల పాలిటి ప్రజా సేవకుడని ఉమ్మడి రాష్ట్రాలలో ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయారన్నారు. వైయస్సార్ ఆశయ సాధన కోసం తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో కూడా ఎంతో కృషి చేశారన్నారు. స్థానిక ఎన్నికలు, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్సీపి విజయం సాధించి అధికారం లోనికి వస్తుందన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు జవాబుదారీగా ఉంటూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, ఎంపీపీ వీరభద్రుడు ,ప్రముఖ పారిశ్రామికవేత్త చక్రం బీడీ అధినేత ముళ్ళ షబ్బీర్ అహ్మద్, వ్యాపారవేత్త రమణారెడ్డి, సోహెల్, తదితరులు పాల్గొన్నారు

# సూక్ష్మ నీటి సాగు పద్ధతులు పాటించండి..

## జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు



**చాగలమర్రి జూన్ 25 నంది పత్రిక** మండలంలోని రైతులు సూక్ష్మ నీటి సాగు పద్ధతులను పాటిస్తూ వర్షపు నీటిని నిలువ చేసుకోవడానికి నీటి కుంటలను( ఫార్మ్ పాండ్ ) ఏర్పాటు చేసుకుని అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం పెద్ద వంగలి గ్రామంలో ప్రభుత్వ పథకాలను, సాగునీటి పద్ధతులను, నాణ్యమైన దిగుబడి, తక్కువ పెట్టుబడి, ఆధునిక యంత్ర పరికరాలు ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. పీఎండిఎస్ ద్వారా పెద్ద వంగలి గ్రామానికి చెందిన వెంకట్రామయ్య పొలంలో 30 రకాల విత్తనాలను కలిపి చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్లో ఓ ఏటీఎంలో.. డ్రా చేసిన దానికన్నా రూ.2200 అధికంగా క్యాష్!

హైదరాబాద్లోని ఒక ఏటీఎంలో తలెత్తిన సాంకేతిక లోపం కారణంగా, నగదు విత్ డ్రా చేసిన ఓ వ్యక్తికి తాను అడిగిన దానికంటే ఎక్కువ మొత్తం వచ్చింది. సదరు వ్యక్తి తక్షణమే స్పందించి పోలీసులకు సమాచారం అందించడంతో, వారు ఘటనా స్థలానికి చేరుకుని ఏటీఎంను తాత్కాలికంగా మూసివేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన గురువారం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాహీన్నగర్లో చోటుచేసుకుంది. షాహీన్నగర్లోని హైవే హోటల్ సమీపంలో ఉన్న హిటాచీ ఏటీఎంలో ఓ వినియోగదారుడు నగదు డ్రా చేశాడు. అయితే, తాను కోరిన మొత్తం కంటే సుమారు రూ. 2,200 అదనంగా రావడంతో అతను విస్తుపోయాడు. వెంటనే ఈ విషయాన్ని బాలాపూర్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా, వారు హుటాహుటిన అక్కడికి చేరుకుని ఇతర వినియోగదారులు డబ్బులు ఉపసంహరించుకోకుండా ఏటీఎంను తాత్కాలికంగా మూసివేయించారు.

# మొగల్తూరు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల అభివృద్ధికి రైతులు ముందుకు రావాలి





## రైతులు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 25 నంది పత్రిక** మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందుతున్న తోటల పెంపకం, పండ్ల తోటల అభివృద్ధి అవకాశాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల ఏర్పాటుకు ప్రభుత్వం విస్తృత సహాయం అందిస్తోందన్నారు. రైతులు తమ భూముల్లో పండ్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవడం ద్వారా దీర్ఘకాలిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా మామిడి, కొబ్బరి, జామ, నిమ్మ, దానిమ్మ, మునగ, సీతాఫలం, సపోటా, నేరేడు, చింత, మల్లె, గులాబీ తదితర పంటలతో పాటు డ్రాగన్ ఫ్రూట్ సాగుకు కూడా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు కోసం మొక్కల నాటడం నుంచి మూడు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చుల వరకు సుమారు రూ.2.02 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. రైతులు పెద్ద ఎత్తున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అర్హతల విషయంలో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అధికారులు గ్రామస్థాయిలో రైతులకు పూర్తి సహకారం అందించి అంచనాలు సిద్ధం చేసి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వ్యవసాయ, ఉద్యానవన రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మామిడి, కొబ్బరి తోటలతో పాటు అంతర పంటలుగా కోకో, డ్రాగన్ ఫ్రూట్ వంటి అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటలను ఎంపిక చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచడమే దీని ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమాచారం, సాంకేతిక సలహాలు, అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని అధికారులను సూచించారు.తొలుత జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ఉద్యానవన పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, అర్హత మేరకు భూమి కలిగిన ప్రత్యేక రైతు అర్హులే అన్నారు. మొక్కలు నాటడానికి గుంతలు తీసే దగ్గర్నుండి మొక్కలు, వాటి పోషణకు ఎరువులు అన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మూడు సంవత్సరాలు వరకు వాటి పోషణకు వాటి పోషణ అవసరమైన అన్నింటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఒక రైతు వ్యవసాయ క్షేత్రంలో స్వయంగా కొబ్బరి చెట్లను నాటారు. అనంతరం అంగన్వాడి వర్కులకు ఇండక్షన్ స్టవ్ లను అందజేశారు. పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా ఆహార పదార్థాలను అందించాలని, అప్పుడే బలమైన, తెలివి గలిగిన పిల్లలు దేశాభివృద్ధికి దోహదపడతారన్నారు. కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సి అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి ప్రియదర్శిని, ఎంపీడీవో సారంగపాణి, ఏఎంసీ చైర్మన్, ప్రజాప్రతినిధులు రామరాజు, సాంకేతిక సహాయకులు, ఏపీవోలు, పెద్ద సంఖ్యలో రైతులు, డ్వాక్రా మహిళలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





# తీర ప్రాంత మత్స్యకార కుటుంబాలకు వరంగా 'మీ ఇంటికి మీ డాక్టర్' సేవలు



**నరసాపురం బ్యూరో చీఫ్ జూన్ 25, నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ (ఆర్ఈసీ) సి.ఎస్.ఆర్ నిధులతో అమలు చేస్తున్న "మీ ఇంటికి మీ డాక్టర్" మొబైల్ మెడికల్ యూనిట్ గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో పర్యటిస్తున్న మొబైల్ మెడికల్ యూనిట్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి సేవల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎంపికైన 30 రెడ్ క్రాస్ బ్రాంచీలలో పశ్చిమగోదావరి జిల్లా ఒకటిగా ఎంపిక కావడం విశేషమన్నారు. మార్చి 23, 2026న ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్‌ను మూడు సంవత్సరాల పాటు సుమారు రూ.1.30 కోట్ల వ్యయంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. నరసాపురం మండలంలోని 17 గ్రామాల్లో ఇప్పటివరకు ఐదు పర్యాయాలు మొబైల్ మెడికల్ యూనిట్ పర్యటించి 5,722 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, శిశుమాత మరణాల రేటును తగ్గించడం, అంటువ్యాధుల నియంత్రణ, 100 శాతం టీకాకరణ సాధించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యాలన్నారు. డాక్టర్, నర్స్, ఫార్మసిస్ట్, డ్రైవర్‌తో కూడిన బృందం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక మరియు అంటువ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు, మందులు అందజేస్తోందని చెప్పారు. రోజుకు సుమారు 100 మందికి, నెలకు 2,000 మందికి, సంవత్సరానికి 25,000 మందికి వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు ఇంటి వద్దే అందుబాటులోకి వచ్చి ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆర్డీవో దాసిరాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం.ఎస్.వి.ఎస్. బద్రిరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒబిలి శెట్టి కనకరాజు, తహసీల్దార్ ఈ.నాగార్జున, వైద్య సిబ్బంది, తదితరులు




# జిల్లాలో జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించాలి

### గ్రామ, మండల, డివిజనల్, మున్సిపల్, జిల్లా స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 25, నంది పత్రిక** జూన్ 28 నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. జిల్లాలోని 0–5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లోని వశిష్ఠ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జిల్లా పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 0–5 సంవత్సరాల వయస్సు గల 1,74,756 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 1,151 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణ కోసం 4,518 మంది సిబ్బందికి విధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం జరిగే రోజు ఏవైనా కారణాల వల్ల పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలను గుర్తించి, జూన్ 29 మరియు 30 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వ్యాక్సిన్ అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఒక్క చిన్నారైనా మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. బస్సు స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు మరియు రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేసి ప్రయాణాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించాలని సూచించారు. వలస కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల కుటుంబాలు, గ్రామాల చివర గుడారాల్లో నివసించే కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతున్న మూడు రోజుల పాటు సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులకు ఎటువంటి సెలవులు మంజూరు చేయబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే కార్యక్రమం సజావుగా జరిగేలా మూడు రోజుల పాటు జిల్లాలో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పల్స్ పోలియోపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్రామ, మండల, డివిజనల్, మున్సిపల్ మరియు జిల్లా స్థాయిల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్‌ల ద్వారా ప్రచారం చేయడంతో పాటు బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రజా ప్రదేశాల్లో మైక్ అనౌన్స్‌మెంట్‌ల ద్వారా కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో నూరు శాతం లక్ష్య సాధనకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ కోరారు. అనంతరం "ప్రతిసారి రెండు చుక్కలు... పోలియోపై నిరంతరంగా విజయం" అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గీతాభాయి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుదాలక్ష్మి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, డీపీవో కె.అనురాధ, డీఈవో ఇ.నారాయణ, జిల్లా కార్మిక శాఖ అధికారి ఎ.లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్.వి అరుణకుమారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది,పాల్గొన్నారు.



# రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



## వ్యవసాయ, ఉద్యానవన రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### . జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 25 నంది పత్రిక** మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన "రైతన్నా – మీకోసం" రైతు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, వ్యవసాయాభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ సంబంధిత సేవలు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయం చేసే ప్రతి రైతుకు, ఉద్యానవన పంటలు సాగు చేసే ప్రతి రైతుకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల ఆరోగ్యపరమైన మరియు మార్కెటింగ్ పరమైన సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల అధిక రసాయన అవశేషాల కారణంగా కొన్ని వ్యవసాయ ఉత్పత్తులు తిరస్కరణకు గురైన సంఘటనలను ప్రస్తావిస్తూ, రైతులు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సాగు విధానాల వైపు మళ్లాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన "ఏపీ ఫార్మర్స్ యాప్" ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ ద్వారా ఎరువుల లభ్యత, వాతావరణ సమాచారం, పంటల మార్కెట్ ధరలు, వ్యవసాయ శాఖ అధికారుల సంప్రదింపు వివరాలు తదితర సమాచారం సులభంగా పొందవచ్చన్నారు. ప్రతి రైతు ఈ యాప్‌ను వినియోగించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. హార్టికల్చర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం కింద సుమారు రూ.14 వేల కోట్లతో ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని వచ్చే మూడు సంవత్సరాల్లో గణనీయంగా పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇటీవల ఉపాధి హామీ పథకం కింద కొబ్బరి తోటల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినట్లు పేర్కొంటూ, తోటలు ఏర్పాటు చేసిన రైతులు మైక్రో ఇరిగేషన్, బిందు సేద్యం పథకాలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలంలోని యాదవోలు గ్రామం వద్ద ప్రతిపాదిత "కోకో సిటీ" ప్రాజెక్టు ద్వారా కోకో సాగు, మార్కెటింగ్, ప్రాసెసింగ్ రంగాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మొగల్తూరు ప్రాంతం మామిడి సాగుకు ప్రసిద్ధి చెందిన నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న పురుగుమందుల సమస్యలను వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. "పొలం పిలుస్తోంది" వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు నేరుగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా రసాయనాల వినియోగం తగ్గి ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, ఆధునిక సాంకేతికత, సబ్సిడీ పథకాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోందన్నారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కొత్తపల్లి సుబ్బారాయుడులి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు నిజంగా క్షేత్రస్థాయికి చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు నిరంతరం పరిశీలిస్తున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, నీటిపారుదల తదితర శాఖలు గ్రామస్థాయిలో పర్యటిస్తూ రైతుల సమస్యలను తెలుసుకొని పరిష్కార చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, వ్యవసాయ ప్రోత్సాహక పథకాలు, సాగునీటి సదుపాయాలు, ఉద్యానవన అభివృద్ధి కార్యక్రమాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి ప్రియదర్శిని, డ్వామా పిడి కే సి హెచ్ అప్పారావు, ఎఫ్డిఓ వివేక్, వి ఏ ఓ రహీం షేక్, ఎంపీడీవో సారంగపాణి, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, ప్రజాప్రతినిధులు రామరాజు, జానకిరామ్, శివ నాని, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# విద్యార్థులు విద్యపైనే పూర్తి దృష్టి సారించాలి





## లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు

## ఆడపిల్లల విద్య కుటుంబం, సమాజ అభివృద్ధికి బాటలు వేస్తుంది

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం బ్యూరో చీఫ్ జూన్ 25, నంది పత్రిక** విద్యార్థి దశలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధన కోసం క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ప్రధాన వ్యాపకం చదువే కావాలని, విద్యతోనే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ఆకస్మికంగా సందర్శించారు. మొదట పాఠశాల ఆవరణ, వసతి గృహం, పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన అనంతరం విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. భోజన నాణ్యత, రుచి, మెనూ అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు.

అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి చదువులు, భవిష్యత్ లక్ష్యాలు, అభిరుచులు, క్రీడలు, పోటీ పరీక్షలపై ఆసక్తి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఒక బాధ్యతగా కాకుండా జీవితాన్ని మార్చే అవకాశంగా భావించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మెరుగైన విద్యా సదుపాయాలు, నాణ్యమైన ఆహారం, వసతి, పాఠ్యపుస్తకాలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ప్రతి విద్యార్థి లైబ్రరీలోని పుస్తకాలను క్రమం తప్పకుండా చదవాలని, పాఠ్యాంశాలకు మించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆడపిల్లల విద్య సమాజాభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్న కలెక్టర్, బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడితే భవిష్యత్తులో కుటుంబ వ్యవస్థను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దగలరని తెలిపారు. స్వయం సమృద్ధి సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు స్వయంగా తయారుచేసిన క్రాఫ్ట్ వస్తువులు, కళాఖండాలు, లేసు అల్లికలు మరియు ఇతర సృజనాత్మక ప్రదర్శనలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ విద్యార్థులను అభినందించారు. వారి ప్రతిభను మెచ్చుకుని మరింత ప్రోత్సాహం అందించారు. జిల్లా కాపు కార్పొరేషన్ చైర్మన్



కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థలను ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా వాతావరణం, ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే "తల్లికి వందనం" పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో ఆర్థిక సహాయం అందజేస్తూ విద్యాభ్యాసానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి.సూరిబాబు, తహసీల్దార్ ఈ.నాగార్జున, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.మౌనిక, ఎంఈఓ జాన్ ప్రభాకర్, పుష్పరాజ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు..





# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

## ఓటర్లకు, బిఎల్వోలకు నాన్-బిఎల్వోలు సహకారం అందించాలి

## కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్వర్ణ వార్డు కార్యాలయాల ఉద్యోగులు సమిష్టిగా పనిచేయాలని, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. గురువారం స్వర్ణ వార్డు కార్యాలయాల అడ్మిన్, ప్లానింగ్, అమినిటీస్, శానిటేషన్, వెల్ఫేర్, రెవెన్యూ, ఏఎన్ఎం కార్యదర్శులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యల్ప పురోగతి ఉన్న బిఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు స్వర్ణ వార్డు కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్యదర్శులందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు. బిఎల్వోలతో పాటు నాన్–బిఎల్వోలు సైతం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. బిఎల్వోలు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం కార్యాలయాలకు వచ్చే ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడం, ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, అవసరమైన సమాచారం అందించడం వంటి పనులను తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలన, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, తిరిగి వాటిని డిజిటలైజ్ చేయడాన్ని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.

టెలీకాన్ఫరెన్స్‌లో అసిస్టెంట్ ఈఆర్వోలు, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఎన్నికల సూపరింటెండెంట్ సుబ్బన్న, సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి

## ప్రతి ఇంటికి వెళ్లి 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలి

## రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**నరసాపురం బ్యూరో చీఫ్ జూన్ 25, నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి జిల్లాలో నమోదు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించడంతో పాటు ఎన్రోల్మెంట్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. నరసాపురం రూరల్ మండలం లక్ష్మణేశ్వరం గ్రామం, నరసాపురం పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లకు స్వయంగా ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేశారు. ఇంటింటి సర్వే సందర్భంగా 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం ఆ గృహాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను సరిపోల్చాలని కలెక్టర్ సూచించారు. జాబితాలో ఉన్న వ్యక్తులు ఆ ఇంటిలో లేకపోతే వారు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో గుర్తించి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో సర్ ప్రక్రియలో నమోదు శాతం రాష్ట్ర స్థాయిలో ఆశించిన మేర లేదని పేర్కొన్న కలెక్టర్, రానున్న రెండు రోజుల్లో ప్రత్యేక కార్యాచరణతో పనులను వేగవంతం చేసి శాతాన్ని గణనీయంగా పెంచాలని అధికారులకు సూచించారు. జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. బీఎల్‌వోలు ప్రతి గృహాన్ని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలని, ఎవరూ మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇదిలా ఉండగా, నరసాపురం పట్టణ పరిధిలో సర్ ప్రక్రియ పరిశీలన సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో సరఫరా అవుతున్న తాగునీరు కలుషితంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్, స్థానికులు తీసుకొచ్చిన నీటిని అక్కడే పరిశీలించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలు అందించిన నీటిని మున్సిపల్ కమిషనర్ స్వయంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించగా, ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి ఆ నీటిని తాగి పరిశీలించారు. అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, తహసీల్దార్ ఈ.నాగార్జున, ఎంపీడీవో సి.హెచ్.త్రిశూలపాణి, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్యూమరేషన్ ఫారాలు బిఎల్‌ఓ లు మాత్రమే పంపిణీ చేయాలి



## జిల్లాలో ఇప్పటికే 90 శాతానికి పైగా ఎన్యూమరేషన్ ఫారాలు అందించాం

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) పారదర్శకంగా నవీకరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

**ఏలూరు, బ్యూరో చీఫ్ జూన్, 25 నంది పత్రిక** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన (సర్) లో భాగంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు బిఎల్‌ఓ లు మాత్రమే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సరై ) రాజకీయపార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ

ఏలూరు జిల్లాలో ఓటరు జాబితాలను పారదర్శకంగా, దోషాలు లేకుండా నవీకరించడానికి చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (౨×=) ప్రక్రియ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అదేసమయంలో అనర్హులైన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో చేరకుండా ఉండడం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్) యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (౨×=) ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లను సరిచేయడం, డూప్లికేట్ పేర్లను తొలగించడం, మరియు కొత్తగా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా బిఎల్‌ఓ లు విధులు నిర్వర్తించాలని, ఎన్యూమరేషన్ ఫారాలను రాజకీయపార్టీల ప్రతినిధులు ఎవరికీ అప్పగించకుండా బిఎల్‌ఓ లే ప్రతీ ఇంటికి వెళ్లి అందించాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ )లో భాగంగా జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు ఇంటింటా సర్వేను సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికే జిల్లాలో 90 శాతం మేర ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జూలై 21వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. తదుపరి ;జులై, 21వ తేదీ నుండి ఆగస్టు 20వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబరు 22వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారని తెలిపారు. సెప్టెంబర్ వరకు నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అత్యంత కీలకమన్నారు. జిల్లావ్యాప్తంగా జరగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( సర్) సజావుగా, సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇంచార్జ్ డిఆర్‌ఓ దేవకీదేవి, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు పి .వి. వి.ఎస్ ప్రసాద్, వి. స్టాన్లీ బాబు, ఎల్. సుభాష్, రాజనాల రామమోహనరావు, నెరుసు నెలరాజు, ఏ . రతన్ కాంత్, ఆర్. లింగరాజు, డి.ఎన్ .వి.డి. ప్రసాద్, పి . రవికుమార్, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది అచ్యుత్, నాయక్, రాజేష్, ప్రభృతులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

నంది పత్రిక
శుక్రవారం 26 - 06 -2026

# విద్యార్థుల స్వరానికి కాంగ్రెస్ వేదిక





## విద్య, ఉపాధి, భవిష్యత్తుపై విద్యార్థుల ఆవేదన

### ఛాత్రోన్ కీ గూంజ్ సమావేశంలో విద్యార్థుల ఆవేదన

### విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ

**కర్నూలు సిటీ నందిపత్రిక** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 25న జెడ్పి సమావేశ మందిరంలో నిర్వహించిన "ఛాత్రోన్ కీ గూంజ్" విద్యార్థుల సంప్రదింపుల సమావేశానికి విద్యార్థులు, యువజన ప్రతినిధులు, విద్యావేత్తలు మరియు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా నీట్ , జీ వంటి పోటీ పరీక్షలలో పెరుగుతున్న ఒత్తిడి, కోచింగ్ సెంటర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి, అధిక విద్యా వ్యయాలు, పరీక్షల నిర్వహణలో లోపాలు, పేపర్ లీకులు, విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగ అవకాశాల కొరత వంటి అంశాలపై తమ ఆవేదన వ్యక్తం చేశారు. వక్తలు మాట్లాడుతూ దేశ యువత భవిష్యత్తు విద్యా వ్యవస్థపై ఆధారపడి ఉందని, విద్యార్థుల ప్రతిభను కేవలం ఒక పరీక్ష లేదా ర్యాంక్‌తో కొలవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలని, విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థులు అందించిన సూచనలు, అభిప్రాయాలు మరియు డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి నివేదించి, విద్యా రంగంలో సమగ్ర సంస్కరణల కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. "విద్యార్థుల స్వరం దేశ భవిష్యత్తుకు మార్గదర్శకం కావాలి" అనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, విద్యావేత్తలు, మీడియా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, సేవాదళ్ జిల్లా చైర్మన్ సజ్జాద్ హుస్సేన్, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ మారుతీ రావు, డిసిసి మాజీ అధికార ప్రతినిధి చిన్న రామాంజనేయులు, ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు దిలీప్ ఢోకా, చిన్న నరసింహులు, డి సి సి మాజీ ప్రధాన కార్యదర్శులు, రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నస్వామి, విద్యార్థి సంఘాల నాయకులు ఆనందబాబు, భరత్ కుమార్ ఆచారి, రంగ ముని నాయుడు, రవికుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనిధి రాయల్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు మంత్రాలయం గోవర్ధన్ రెడ్డి, వెల్దుర్తి శేషయ్య, వశీ భాష, లక్ష్మన్న, ఎజాస్, ఫిరోజ్, మరియు, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పోస్టర్ ఆవిష్కరించిన మేకపాటి విక్రమ్ రెడ్డి

### ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు



**నెల్లూరు జూన్ 25నంది పత్రిక :** విద్యార్థుల భవిష్యత్తు, సురక్షితమైన విద్యా వాతావరణమే లక్ష్యంగా యాంటీ ర్యాగింగ్ అవగాహన పోస్టర్‌ను నెల్లూరులోని మేకపాటి నివాసంలో గురువారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనారోగ్యకరమైన సంస్కృతికి యువత దూరంగా ఉండాలని సూచించారు. వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నేలటూరి మల్లికార్జున రెడ్డి, వైఎస్సార్సీపీ నియోజకవర్గ విద్యార్థి, యువజన నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మధ్య స్నేహం, పరస్పర గౌరవం పెరగాలని, సీనియారిటీ పేరుతో ఎలాంటి వేధింపులకు పాల్పడకూడదని తెలిపారు. ర్యాగింగ్ సరదా కాదని, అది ఒకరి జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే చర్యగా మారే ప్రమాదం ఉందన్నారు. అలాగే ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం పడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కాలేజీల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడేందుకు ప్రతి విద్యార్థి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం యాంటి ర్యాగింగ్ దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేకపాటి విక్రమ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నవ చండీ యాగానికి సహకరించిన వారిపై వేటు

### -కొలనుభారతీ క్షేత్రంలో అనుమతులు లేకుండా యాగాలు చేయకూడదు

### -శ్రీశైలం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం. శ్రీశైల దత్తత దేవాలయమైన కొలనుభారతి క్షేత్రంలో అనధికారికంగా జరిగిన నవచండీ యాగానికి సహకరించిన సిబ్బందిపై వేటువేసినట్లు శ్రీశైలం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 వ తేదిన కొంతమంది వ్యక్తులు శ్రీశైలం దేవస్థానం అధికారుల అనుమతులు లేకుండా కొలనుభారతి క్షేత్రం నందు నవచండీ యాగం నిర్వహించారు. ఈ విషయం పలు వార్తపత్రికల్లో, టీవీ చానల్లలో రావడంతో విచారణ కోసం శ్రీశైలం దేవస్థానం ఏఈఓ ఫణిధర్ ప్రసాద్ నియమించి విచారణ చేయించామన్నారు. ఇందులో నవచండీ యాగానికి సహకరించిన ఆలయ సిబ్బంది అయిన శివశంకర్, కె. తిరుపాలులను సస్పెండ్ చేశామని వెల్లడించారు. అదేవిధంగా క్షేత్రంలో అనధికారికంగా యాగం చేస్తుంటే పురోహితులు అడ్డుకోవడంగాని, దేవస్థానం అధికారులకు సమాచారం ఇవ్వనందుకు పురోహితులు చక్రపాణి శర్మ, శ్రీనివాస శర్మలకు సోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మరళ పురోహితులపై విచారణ చేసిన పూర్తిగా విధుల నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. కాగా క్షేత్ర పరిదిలో అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు తొమ్మింది వేధపండితుల సమక్షంలో నవచండీ యాగం చేస్తే ఆ వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేవలం సిబ్బందిపై వేటువేయడం ఎంటని శ్రీశైలం దేవస్థానం అధికారులపై భక్తులు, ప్రజలు మండిపడుతున్నారు. ఏదీ ఏమైనా ఇటువంటి సంఘటనలు మరల చోటుచేసుకోకుండా శ్రీశైలం దేవస్థానం అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు, ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం

### 5ఏళ్లలోపుచిన్నారులందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలి

### నగరపాలక సంస్థ ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.రఘు

**కర్నూలు సిటీ నందిపత్రిక** జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు పిలుపునిచ్చారు. గురువారం కొత్తపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.రఘు మాట్లాడుతూ.. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను రక్షించేందుకు పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నగరంలోని 229 పోలియో బూత్‌ల పరిధిలో 82,964 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జూన్ 28న చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో పల్స్ పోలియో బృందాలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రయాణాల్లో ఉన్న చిన్నారులను బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇటుక బట్టీలు, సంచార జాతుల నివాస ప్రాంతాలు, రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలు, క్వారీల వద్ద గుర్తించి వారికి కూడా పోలియో వ్యాక్సిన్ అందించాలని సూచించారు.



అలాగే చిన్నారులు ఇళ్లలో, పొలాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఒక్క చిన్నారిని కూడా వదిలిపెట్టకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి వారి నిండు జీవితాన్ని కాపాడుదామని ఎంహెచ్ఓ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భార్గవి, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై పారదర్శకత పాటించాలి.

### వైఎస్ఆర్సిపి యువనాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి.




**బేతంచర్ల జూన్ 25 ( నంది పత్రిక ).** బేతంచెర్లమండలంలో కొనసాగుతున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఐఆర్ ) ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా వైసీపీ శ్రేణులు, బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు యువ నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. బేతంచెర్ల పట్టణంలోని వైఎస్సార్సిపి కార్యాలయంలోగురువారం ఆయన వైసీపీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, బీఎల్ఏల బాధ్యతలు, ఓటరు జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా బుగ్గన అర్జున్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటరు జాబితా సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి బూత్ పరిధిలో పర్యటించి ఓటరు జాబితాను సవరిస్తారని తెలిపారు. ఆ సమయంలో బీఎల్ఏలు తప్పని సరిగా వారితో పాటు ఉండి, ప్రతి దశను పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన యువత, మహిళలు, వలస దారుల పేర్లు జాబితాలో చేరేలా చూడాలని, అదే సమయంలో మృతి చెందిన వారు, డబుల్ ఎంట్రీలు, తప్పుడు చిరునామాలు ఉన్నవారి పేర్లను తొలగించే ప్రక్రియలోనూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల సమయంలో అది పెద్ద సమస్యగా మారుతుందని హెచ్చరించారు. సర్ ప్రక్రియలో ఏమైనా అవకతవకలు జరిగినట్టు గుర్తిస్తే వెంటనే పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి బూత్‌లో పార్టీకి బలమైన బీఎల్ఏ ఉండేలా చూడాలని, వారికి పూర్తి శిక్షణ ఇచ్చి ప్రక్రియపై అవగాహన కల్పించాలని పార్టీ మండల నాయకత్వానికి సూచించారు. ఓటరు జాబితా సవరణ అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని,ఇది ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు,మాజీ సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ బూత్‌లకు చెందిన బీఎల్ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సొదరదిన్నెలో ఓ ఇంట్లో దోపిడీ రూ.50000,ఎత్తుకెళ్లిన దొంగ

### వరుస దోపిడీలతో భయందోళన చెందుతున్న జనాలు

### మొన్న గాంధీనగర్ లోని ఆలయంలో దోపిడీ

### గురువారం సొదరదిన్నెలోని ఓ ఇంట్లో మాయల ఫకీర్ వేశంలో దోపిడీ

**కోవెలకుంట్ల జూన్ 25నందిపత్రిక** కోవెలకుంట్ల మరియు చుట్టుప్రక్కల గ్రామాల్లో జరుగుతున్న దోపిడీలతో జనాలు భయందోళన చెందుతున్నారు. మొన్న గాంధీనగర్ సత్యనారాయణ స్వామి ఆలయంలో దోపిడీ జరగగా గురువారం సొదరదిన్నె గ్రామంలో ఫకీర్ వేశంలో బిక్షగాడిలా వచ్చిన దొంగ అమాయకురాలైన వివాహితను మాయమాటలతో మోసం చేసి రూ. 50,000నగదు ఎత్తుకెళ్లాడని బాధితురాలు ఖాసీంబి వాపోయింది .ఈ నేపథ్యంలో జనాలు ఎవరిని నమ్మాలో ఏ దొంగ ఏ రూపంలో వస్తాడోనని భయందోళన చెందుతున్నారు.

**పోలీసులను ఆశ్రయించిన బాధితులు** సొదరదిన్నెల్లో గురువారం జరిగిన నగదు దోపిడీ పై బాధితులు ఖాసీంబి ఆమె భర్త పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దొంగ కోసం గాలిస్తున్నారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను పోలీసులు తొందరగా పట్టుకోవాలని బాధితులు పట్టణవాసులు కోరుతున్నారు.

# మంచి ఆశయంతో ముందుకు సాగాలి

### జిల్లా లీగల్ అండ్ ప్రొహిబిషన్ అధికారి సుదర్శన్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 25, నంది పత్రిక** జీవితం చాలా విలువైనదని మత్తుపదార్థాలకు అలవాటు పడకుండా, వ్యక్తిగత శుభ్రత కలిగి మంచి పోషకాహారం తీసుకుంటూ మంచి ఆశయంతో ముందుకు సాగాలని జిల్లా లీగల్ అండ్ ప్రోహిబిషన్ అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణం లోని బి సి బాయ్స్ హాస్టల్ లో ఐసీడీఎస్ సూపర్వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో నిషా ముక్త్ భారత్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మత్తుపదార్థాలకు అలవాటు పడవద్దని, వాటి వలన కలిగే నష్టాలను వివరించారు. మంచి క్రమశిక్షణతో మెలగాలని, ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా ముందుకు సాగాలి తప్ప వత్తిడిలను ఎదుర్కోలేక ఆత్మహత్య చేసుకోవడం పరికరం కాదన్నారు. పిల్లలు ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

# ఉర్దూ రెసిడెన్సియల్ జూనియర్ కాలేజీ ని సందర్శించిన ప్రభుత్వ సలహాదారులు యం ఏ షరీఫ్



**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలులోని ఏపీ ఉర్దూ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ. షరీఫ్ సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి మరియు ఇతర సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రటరీ న బషీర్ అహ్మద్ మరియు నంద్యాల మైనారిటీ నాయకులు మహమ్మద్ గౌస్ ఇతర ప్రముఖులు హాజరయ్యారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎం.ఏ. షరీఫ్ పేర్కొన్నారు. మైనారిటీ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం మరియు భవిష్యత్ అవసరాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు సిబ్బందితో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు.

# సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం

సికింద్రాబాద్‌లో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. స్వప్నలోక్ కాంప్లెక్స్ పక్కన ఉన్న సూర్య కిరణ్ బిల్డింగ్ మొదటి అంతస్తులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం నుంచి పొగ, మంటలు ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా భవనంలోని పలు అంతస్తులు పొగతో నిండిపోయాయి. భవనంలో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తరలించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో భవనంలో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై విచారణ

పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. గతంలో ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పలువురు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు పరిశీలించింది. విచారణ సందర్భంగా అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు కాపీలను కోర్టుకు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలతో పాటు స్పీకర్ కూడా తమ కౌంటర్ దాఖలు చేయాలని మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఇప్పటివరకు కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో కేసు విచారణను వాయిదా వేస్తూ తదుపరి విచారణను జూలై 22కు నిర్ణయించింది.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి... మన భవిష్యత్తు మన చేతిలోనే :ఎస్సై జఫరుల్లా



**నందికొట్కూరు జూన్ 25(నంది పత్రిక** )నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం నందికొట్కూరు పట్టణంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రెండు చోట్ల నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ముందుగా నందికొట్కూరు పట్టణంలోని సి డి పి ఓ ఆఫీసు నందు మంగవల్లి , సిడిపిఓ అధ్యక్షతన మరియు ఎక్సైజ్ ఎస్సైలు భాష్యం శ్రీనివాసులు జఫరుల్లా ఆధ్వర్యంలో మదకద్రవ్యాల పై వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మంగవల్లి మాట్లాడుతూ మన రాష్ట్రంలో మత్తు మాదక ద్రవ్యాలు లేకుండా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తుందని అందుకు మన అందరి సహకారం కల్పించవలసి ఉంటుందని తెలియజేశారు.ఎస్సై జఫరుల్లా మాట్లాడుతూ మీ పరిసరాలలో ఎవరైనా గంజాయి లాంటి మాదకద్రవ్యాలు సేవించేవారు ఉన్నాయెడల మా శాఖకు సమాచారం ఇవ్వవలెనని అదే విధంగా మాదకద్రవ్యాల వ్యసనపరులు ఎవరైనా ఉంటే వారి లో మార్పు తీసుకుని రావడానికి డాక్టర్ల పర్యవేక్షణ లొ డి- అడిక్షన్ సెంటర్ ద్వారా వారికి మంచి ప్రవర్తన కలిగేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం అయినది తదుపరి నంది జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ శ్రీకాంత్ ఏ.వో. జయచంద్రుడు ఇతర అధ్యాపకులు మరియు , విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ మరియు ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వెదుర్ల నాగేశ్వరరావు ప్రధమ వర్ధంతి-సుధాకర్, ప్రసాదు సురేష్ కొవ్వొత్తులతో ఘన నివాళులు



**శిరివెళ్ల (నంది పత్రిక)**మండల పరిధిలోని మేజర్ పంచాయతీ ఎర్రగుంట్ల గ్రామంలో వెదుర్ల నాగేశ్వరరావు ప్రధమ వర్ధంతిని వెదుర్ల సుధాకర్, ప్రసాద్, సురేషు వారి కుటుంబ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈయన గతంలో కళావృత్తి, కథానాయకుడు ,మహా నాయకుడిగా, డ్రామా, చెక్కభజన గురువు, రాజకీయ నేత గా ఎన్నో ప్రైవేటు, ప్రభుత్వ ప్రశంసలు పొంది, పేరు ,ప్రఖ్యాతలు తాలూకా, జిల్లా స్థాయిలో నిలిచిపోయాయి. ఈ ప్రధమ వర్ధంతి సందర్భంగా అభిమానులు, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ఘనంగా కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. ఈయన తో గడిపిన మధుర జ్ఞాపకాలు అనునిత్యం అభిమానులు, శిష్యులు ఈయన చేసిన మంచి పనులను నెమరు వేసుకున్నారు. ఇలాంటి వర్ధంతిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని ఆయన కుటుంబ సభ్యులు వ్యక్తం చేశారు.

## వోల్ఫ్ క్లాసిక్ బాడీబిల్డింగ్ పోటీల్లో వెలుగోడు యువకుడి ప్రతిభ: ఐరన్ క్లబ్ ఫిట్నెస్ సెంటర్‌లో ఘన సత్కారం





**వెలుగోడు, జూన్ 25 నంది పత్రిక:** వెలుగోడు పట్టణానికి చెందిన బాడీబిల్డర్ ఎస్. షకీర్ అంతర్రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన ప్రతిష్టాత్మక బాడీబిల్డింగ్ పోటీల్లో ఆయన అద్భుత ప్రదర్శన కనబరిచారు.

జూన్ 21 (ఆదివారం) నాడు బెంగళూరులోని విజయానగర్‌లో గల బి.జి.ఎస్. స్టేడియంలో 'వోల్ఫ్ క్లాసిక్ 2026 - మిస్టర్ & మిస్ సౌత్ ఇండియా' మరియు మెన్స్ ఫిజిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు అత్యంత ఘనంగా జరిగాయి. సౌత్ ఆసియా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దక్షిణ భారత స్థాయి పోటీల్లో, వెలుగోడులోని ఐరన్ క్లబ్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ తరపున ఎస్. షకీర్ ప్రాతినిధ్యం వహించారు. కఠినమైన పోటీ నడుమ తన గ్రూప్‌లో షకీర్ 5వ స్థానాన్ని కైవసం చేసుకొని, అసోసియేషన్ నుండి ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

**కేక్ కట్ చేసి ఘన సత్కారం:**ఎస్. షకీర్ సాధించిన ఈ విజయాన్ని పురస్కరించుకొని వెలుగోడులోని ఐరన్ క్లబ్ ఫిట్నెస్ సెంటర్ నందు ప్రత్యేక విజయ వేడుకలను నిర్వహించారు. జిమ్ ఓనర్ మరియు శిక్షకులు సాధిక్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఇలియాస్ ఖాన్, షంషేర్ అలీ ఖాన్, నూరుల్లా, జబీల్లా మరియు టీచర్ రఫీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా షకీర్ చేత కేక్ కట్ చేయించి, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పాల్గొన్న పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుండి వెళ్ళి దక్షిణ భారత స్థాయిలో ప్రతిభ చాటడం వెలుగోడు ప్రాంతానికే గర్వకారణమని కొనియాడారు. షకీర్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయనకు శిక్షణ ఇచ్చిన ఐరన్ క్లబ్ నిర్వాహకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిమ్ సభ్యులు, క్రీడాభిమానులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని షకీర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది : ముద్దాపురం మదన్ గౌడ్ పిలుపు

ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, ప్రతి పౌరుడు తమ బాధ్యతను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకోవాలని ముద్దాపురం మదన్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఓటు అనేది కేవలం ఒక కాగితం కాదు, అది మన భవిష్యత్తును, సమాజ గతిని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధం.

# ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**రొయ్యల మేత ధరలు, కొనుగోలు ధరలపై రైతుల ఆందోళనలపై సమీక్ష**

**వ్యాపారులు, ఎగుమతిదారులతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి**

**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 25, నంది పత్రిక** జిల్లాలో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆక్వా రంగ అభివృద్ధికి రైతులు, ఫీడ్ డీలర్లు, వ్యాపారులు మరియు సంబంధిత వర్గాల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ఆక్వా ఫీడ్ డీలర్స్ అసోసియేషన్, ఆక్వా ఫార్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఆక్వా రైతులతో కలిసి రొయ్యల మేత ధరలు, ఆక్వా రంగంలో ఎదురవుతున్న సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రొయ్యల మేత (ఫీడ్) ధరలు, వివిధ రకాల ఆక్వా కెమికల్స్ ధరలు గణనీయంగా పెరగడంతో సాగు వ్యయాలు అధికమవుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాల కారణంగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. అలాగే రొయ్యల మేత ధరలు, మార్కెట్‌లో రొయ్యల కౌంట్‌లకు లభిస్తున్న కొనుగోలు ధరలు 10 నుంచి 15 రోజుల వ్యవధిలో కూడా స్థిరంగా ఉండకపోవడం వల్ల రైతులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ధరలలో తరచూ చోటుచేసుకుంటున్న హెచ్చుతగ్గులు రైతులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. రైతుల సమస్యలను శ్రద్ధగా విన్న జాయింట్ కలెక్టర్, ఆక్వా ఫీడ్ ధరలు మరియు రొయ్యల కొనుగోలు ధరల అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ కమిటీ సూచనలు, సిఫార్సుల మేరకు తగిన నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. రైతులకు న్యాయమైన ధరలు లభించేలా, ఆక్వా రంగంలో స్థిరత్వం నెలకొనేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆక్వా ఫీడ్ తయారీదారులు, వ్యాపారులు, ఎగుమతిదారులు మరియు ఇతర సంబంధిత వర్గాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరుపుతామని తెలిపారు. ఆక్వా రంగం జిల్లాలో వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ముఖ్యమైన రంగమని పేర్కొన్న జాయింట్ కలెక్టర్, రైతుల సమస్యల పరిష్కారానికి పరిపాలనాపరంగా సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులు, డీలర్లు, వ్యాపారులు పరస్పర సహకారంతో పనిచేస్తే రంగం మరింత అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఆక్వా ఫీడ్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరామరాజు, ఆక్వా ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తులసి రాంబాబు, ఆక్వా డీలర్లు, ఆక్వా రైతులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నిర్వహణ పనులు (ఫీడర్ మెయింటెనెన్స్) తో పాటు విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో రాంపల్లి దయార సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. రాంపల్లి దయార సబ్‌స్టేషన్‌కు చెందిన 11 కేవీ కరీంగూడ ఏ.జీ.ఎల్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో జాఫర్‌గూడ, తుర్క దయార, బాల వికాస్, దయార విలేజ్ ఏజీఎల్, వేల్పుల వనం, రాంపల్లి దయార మెయిన్ రోడ్, కరీంగూడ ఏజీఎల్ ప్రాంతాలు ప్రభావితమవుతాయి. అలాగే 11 కేవీ వన్నిగూడ ఏ.జీ.ఎల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో బొగారం గ్రామం, బొగారం ఏజీఎల్, బర్షిగూడ గ్రామం, బర్షిగూడ ఏజీఎల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కీసర విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏఏఈ (ఆపరేషన్) ఏ. ఫణీంద్ర విజ్ఞప్తి చేశారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నందు వాలీబాల్ టోర్నమెంట్



అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించి మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించేందుకు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ నందు వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ పోటీలలో పాల్గొన్న మొత్తం 42 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. బాలికలు 10 జట్లు, బాలురు 16 జట్లు, పౌరులు 16 జట్లు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు జీడిమెట్ల పరిధిలోని పౌరులు కలిపి మొత్తం 260 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు, బహుమతి ప్రదానంకు విచ్చేసిన ఎన్.కోటి రెడ్డి, డీసీపీ కుత్బుల్లాపూర్ విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. బాల గంగి రెడ్డి, ఏసీపీ కుత్బుల్లాపూర్ ఈ కార్యక్రమానికి హాజరై మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని క్రీడాకారులకు సందేశమిచ్చారు. జీడిమెట్ల ఎస్హెచ్ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ క్రీడలకు అవును, మాదకద్రవ్యాలకు కాదు అనే సందేశాన్ని వ్యాప్తి చేసేందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించామని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, పాఠశాలలు, పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ ముగింపులో క్రీడాకారులందరితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

## మాధవరం కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ





**కర్నూలు సిటీ నందిపత్రిక** మంత్రాలయం నియోజకవర్గంలోని మాధవరం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి యన్ . చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ రోజు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయడం, ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించడం వంటి అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న గుడిసె ఆది కృష్ణమ్మ ముఖ్యమంత్రి సూచనలను కార్యకర్తలు ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు , జోనల్ పై ఇంచార్జి పల్లెకుల శ్రీనివాస్ రెడ్డి, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ,ఎంపీ బస్తీ పాటి నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి,మండల స్థాయి బాధ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## పేరూరులో మృత్యువాత పడుతున్న గేదెలు

**బోను లోనే మృతి చెందిన గేదె**

**ఊరి బయట పడేసిన మృతి చెందిన గేదె.**





**రుద్రవరం ప్రతినిధి జూన్ 25 (నంది పత్రిక):** మండలంలోని పేరూరు గ్రామంలో పాడి రైతుల కు చెందిన గేదెలు పూటకొకటి చొప్పున చనిపోతూనే ఉన్నాయి. పేరూరు గ్రామానికి చెందిన ప్రహ్లాదుడు , రాముడు రైతులకు చెందిన గేదెలు దిక్కుతోచని జబ్బుతో అక్కడికక్కడే మృతి చెందాయి. వైద్య సేవలకు తోలుకొని వచ్చి గ్రామంలోని బోనులో పెట్టే లోపు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని గ్రామస్తులకు తెలిపారు. ఇలా గ్రామంలో రోజుకొకటి చొప్పున పాడి గేదెలు మృతి చెందుతూనే ఉన్నాయన్నారు. గేదెలకు వచ్చిన జబ్బు ఏమిటో తెలియక ఒకవైపు శతమతమవుతుంటే , మరోవైపు వైద్య సేవలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. పేరూరు గ్రామ పరిధిలో ఇటీవల కొంత కాలం నుండి ఇక్కడ ఇన్చార్జి పశు వైద్యాధికారి ఉండడంతో ఆయన ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళతాడో కూడా తెలియడం లేదంటున్నారు. పాడి రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో బస్సు సౌకర్యాన్ని పెట్టినా కూడా వారు కూడా అందుబాటులో లేకపోవడంతోనే తమ గేదెలు ఇలా మృత్యువాత పడుతున్నాయని ఆరోపిస్తున్నారు. తమ పాడి గేదెలు ఇలా ఎందుకు చనిపోతున్నాయో సంబంధిత అధికారులు స్పందించి పరీక్షలు చేసి జబ్బును గుర్తించి పాడి రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మిగిలిన గేదెలను కాపాడేందుకు తక్షణ వైద్య సేవలు అందించాలని కోరుతున్నారు.

## మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

**కర్నూలు సిటీ నందిపత్రిక** పాణ్యం మండలం గోరుకల్లు గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా నిర్వహించిన పెద్ద స్వామి పీర్ల ఉత్సవంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కాటసాని రామభూపాల్ రెడ్డి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, పాణ్యం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఉత్సవాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరుకల్లు గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కాటసాని కి ఘన స్వాగతం పలికారు.ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడిగా కాటసాని రామభూపాల్ రెడ్డి మరోసారి ప్రజల మన్ననలు పొందారు.



ఫిఫా వరల్డ్ కప్

# క్రీడలు

# బిజినెస్

## మహిళల టీ20 ప్రపంచకప్..టాస్ గెలిచిన బంగ్లా



మహిళా క్రికెట్‌కు భారీ బూస్ట్.. మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన నూతన మార్గదర్శకాలపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ప్రసవానంతరం మహిళా క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు రూపొందించిన ఈ నిబంధనలు, మహిళా క్రికెట్‌కు భారీ ఊతమని ఆయన అభివర్ణించారు. మాతృత్వం, వృత్తిగత కెరీర్‌ను సమన్వయం చేసుకునేందుకు ఈ మార్గదర్శకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఐసీసీ తాజాగా 'రిటర్న్ టు ప్లే పోస్ట్-ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్'ను విడుదల చేసింది. గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత క్రీడాకారిణుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరు దశల విధానాన్ని ఇందులో పొందుపరిచారు. మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన నూతన మార్గదర్శకాలపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ప్రసవానంతరం మహిళా క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు రూపొందించిన ఈ నిబంధనలు, మహిళా క్రికెట్‌కు భారీ ఊతమని ఆయన అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెటర్ల కోసం ఒక నిర్దిష్ట కార్యాచరణను రూపొందించడం ఇదే తొలిసారి. మాతృత్వం కారణంగా ఏ క్రీడాకారిణి కూడా తన దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ మార్గదర్శకాలను తీసుకొచ్చినట్లు ఐసీసీ ఛైర్మన్ జై షా తెలిపారు. గతంలో చాలామంది క్రీడాకారిణులు కుటుంబ బాధ్యతల నిమిత్తం కెరీర్ మధ్యలోనే వీడ్కోలు పలకాల్సి వచ్చేది. ఈ నూతన విధానం ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ఆటలో సుదీర్ఘకాలం కొనసాగేందుకు తోడ్పడుతుందని ఆయన ఆకాంక్షించారు.

## మూడో టెస్టుకు దూరమైన హెన్రీ, ఫిలిప్స్..!



రూ.12 కోట్లు తగ్గించుకుని! ఐపీఎల్ ఫ్రాంఛైజీలు మంచి ఆటగాడితో పాటు జట్టుకు విలువ జోడించగల, స్టేడియానికి అభిమానులను పోటెత్తించగల స్టార్‌డమ్, సత్తా ఉన్న క్రికెటర్‌ను కొనుగోలు చేసేందుకు ఎల్లప్పుడూ మొగ్గుచూపుతాయి. ఆ కోవలోకి వచ్చే ఆటగాళ్లలో రిషబ్ పంత్ ఒకడు. అందుకే, కారు ప్రమాదం నుంచి బయటపడి వచ్చినా రిషబ్ పంత్ వేలంలో రూ.27 కోట్లు దక్కించుకున్నాడు. ఐపీఎల్ వేలంలో ఇదే ఇప్పటివరకు అత్యధిక ధర. కానీ, వరుస సీజన్లలో వైఫల్యం పంత్ విలువను తగ్గించేసింది. ఏకంగా రూ.12 కోట్ల తక్కువ ధరకే రిషబ్ పంత్ పాత ఫ్రాంఛైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారిపోయాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌కు కుల్‌దీప్ కీలక ఆటగాళ్ల ట్రేడింగ్ విజయవంతం 2027 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ముంగిట కీలక ఆటగాళ్ల ట్రేడింగ్‌కు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. ఐపీఎల్ 2026 ఫైనల్‌కు ముందే, లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య పగ్గాలు వదిలేసిన రిషబ్ పంత్.. ట్రేడింగ్‌లో జట్టు మారేందుకు సైతం సుముఖత వ్యక్తం చేశాడు. రూ.27 కోట్ల రికార్డు ధరకు రిషబ్ పంత్‌ను 2025 ఆటగాళ్ల వేలంలో కొనుగోలు చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ పంత్‌ను ట్రేడ్ చేసేందుకు ఫ్రాంఛైజీలకు ఆఫర్ చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పాటు ఐపీఎల్ టైటిల్‌ను రెండు కంటే ఎక్కువ సార్లు నెగ్గిన ఫ్రాంఛైజీ సైతం పంత్‌ను తీసుకునేందుకు ప్రయత్నించింది. చివరగా, ఢిల్లీ క్యాపిటల్స్ రిషబ్ పంత్‌ను కొనుగోలు చేసేందుకు లక్నో సూపర్‌జెయింట్స్‌తో ఒప్పందం ఖరారు చేసుకుంది. రూ.15 కోట్లకు రిషబ్ పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారనుండగా.. పంత్‌కు బదులుగా కుల్‌దీప్ యాదవ్‌ను లక్నో సూపర్‌జెయింట్స్ తీసుకుంది. కుల్‌దీప్ యాదవ్ రూ.13.50 కోట్లు ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి అందుకోగా.. అదే ధరకు లక్నో సూపర్‌జెయింట్స్‌కు మారాడు. రిషబ్ పంత్‌ను ట్రేడ్ చేసిన లక్నో సూపర్‌జెయింట్స్ రూ.27 కోట్ల వేలం పర్సును మిగిల్చుకుంది. కుల్‌దీప్ యాదవ్‌ను రూ.13.5 కోట్లకు తీసుకోవటంలోడ లక్నో సూపర్‌జెయింట్స్ వద్ద మరో రూ.13.5 కోట్ల వేలం పర్సు మిగిలి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ కుల్‌దీప్ యాదవ్‌ను ట్రేడ్ చేసి రూ.13.50 కోట్లను మిగిల్చుకోగా.. రిషబ్ పంత్‌ను తీసుకోవటంతో మరో రూ.1.50 కోట్ల వేలం పర్సును కోల్పోయింది. తగ్గిన రిషబ్ పంత్ రిషత్ పంత్ 2016లో ఐపీఎల్ కెరీర్ ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ఢిల్లీ క్యాపిటల్స్ పాత పేరు) నుంచి మొదలెట్టాడు. 2024 సీజన్ వరకు ఢిల్లీ క్యాపిటల్స్ తరఫునే ఆడాడు. కారు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడిన ఏడాది శ్రేయస్ అయ్యర్ క్యాపిటల్స్ కెప్టెన్‌గా వ్యవహరించి ఆ సీజన్‌లో ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అయినా, క్యాపిటల్స్ యాజమాన్యం పంత్ వైపు మొగ్గుచూపించింది. క్యాపిటల్స్ యాజమాన్యంలో పార్థ్ జిందాల్ వ్యక్తిగతంగా పంత్‌కు అభిమాని. అయినా, వేలంలోకి వచ్చిన పంత్ రికార్డు ధర దక్కించుకున్నాడు. రూ.23 కోట్ల వరకు క్యాపిటల్స్ సైతం పంత్ కోసం ప్రయత్నం చేసింది. రికార్డు ధర ఒత్తిడి, జట్టును నడిపించటంలో ఆందోళన, విపరీత అంచనాలు, సత్వర సక్సెస్ కోరుకునే ఫ్రాంఛైజీ.. ఇలా పలు అంశాలను రిషబ్ పంత్‌పై ప్రతికూల ప్రభావం చూపించాయి. రెండు సీజన్లలో పంత్ ఆటగాడిగా, కెప్టెన్‌గా నిరాశపరిచాడు. ఫలితంగా, ఈ ఏడాది ప్లే ఆఫ్స్‌కు లక్నో అర్హత సాధించలేదు.

## ఇంగ్లండ్‌ను నిలువరించిన ఘనా



భారత క్రికెట్ జట్టుకు గాయం రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి గాయం కారణంగా ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌లకు దూరమయ్యాడు. అతడి స్థానంలో ముంబై యువ ఆల్‌రౌండర్ సూర్యాంశ్ షెడ్గేకు తొలిసారి భారత సీనియర్ జట్టులో చోటు కల్పించినట్లు బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడో వన్డే అనంతరం నితీశ్ ఎడమ తొడ కండరాల్లో అసౌకర్యం ఉన్నట్లు వైద్య బృందానికి తెలియజేశాడు. అనంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో గాయం నిర్ధారణ కావడంతో అతడికి కొంతకాలం విశ్రాంతి, పునరావాసం అవసరమని బీసీసీఐ మెడికల్ టీమ్ సూచించింది. దీంతో ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో జరిగే రెండు టీ20 సిరీస్‌ల నుంచి అతడిని తప్పించారు. ఇప్పటికే గాయం కారణంగా హార్దిక్ పాండ్య అందుబాటులో లేకపోవడంతో, నితీశ్ రెడ్డి జట్టులో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తాడని భావించారు. ముఖ్యంగా బ్యాటింగ్‌తో పాటు మీడియం పేస్ బౌలింగ్ చేయగల ఆల్‌రౌండర్‌గా అతడు జట్టుకు బ్యాలెన్స్ తీసుకొచ్చే ఆటగాడిగా గుర్తింపు పొందాడు. అయితే గాయం కారణంగా అతడు టూర్‌కు దూరం కావడం సెలెక్టర్లకు నిరాశ కలిగించింది. ఇక నితీశ్ స్థానంలో ఎంపికైన 23 ఏండ్ల సూర్యాంశ్ షెడ్గే ఇటీవల శ్రీలంకలో జరిగిన ట్రై-సిరీస్‌లో ఇండియా-ఏ తరఫున ఆకట్టుకున్నాడు. ఐదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేయడంతో పాటు బంతితో కూడా రెండు వికెట్లు సాధించాడు. అలాగే 2024-25 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ టోర్నీలో 251.92 స్ట్రైక్‌రేట్‌తో 131 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు.

## ఉదయం భారీ లాభాలతో ప్రారంభమైన మార్కెట్‌లు.



894 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్.. రూ.5.77 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరి సూచీలకు గ్లోబల్ మార్కెట్ల సెగ.. 894 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్.. రూ.5.77 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరి రూ.5.77 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరి దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. గత ఐదు రోజులుగా భారీగా పుంజుకున్న సూచీలు తీవ్ర ఒత్తిళ్లకు గురయ్యాయి. ఎఫ్‌ఐఐలు భారీగా పెట్టుబడులను ఉపసంహరించుకుపోవడం, ఐటీ, మెటల్ రంగ షేర్లలో అమ్మకాలు జరుగడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు మదుపర్లను నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 893.39 పాయింట్లు లేదా 1.16 శాతం నష్టపోయి 76,200.68 వద్దకు జారుకున్నది. మరో సూచీ ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 278.80 పాయింట్లు లేదా 1.16 శాతం కోల్పోయి 23,824.10 వద్ద స్థిరపడింది. దేశీయ మార్కెట్లు కుప్పకూలడంతో మదుపర్లు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.5.77 లక్షల కోట్లు కరిగిపోయి రూ.474 లక్షల కోట్లకు పడిపోయింది. లాభాల్లో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం వరకు లాభాల్లో కొనసాగాయి. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపర్లలో ఆందోళన నెలకొన్నది. ఫలితంగా అమ్మకాలకు మొగ్గుచూపడంతో ఒక్కసారిగా కుప్పకూలాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఏఐ టెక్నాలజీ దూసుకుపోతుండటంతో ఐటీ రంగ షేర్లపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపిందన్నారు. ఈ నెల 11 నుంచి ఇప్పటి వరకు నాలుగు శాతానికి పైగా ఎగబాకిన సూచీల్లో ప్రాఫిట్ బుకింగ్ జరిగిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రూపాయి మరింత బలహీనం కావడం కూడా సూచీల పతనానికి ఆజ్యంపోసిందన్నారు. ఇన్ఫోసిస్ షేరు 3.36 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు టీసీఎస్, బీఈఎల్, టాటాస్టీల్, అదానీపోర్ట్స్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎస్బీఐ, టైటాన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, రిలయన్స్, ట్రెంట్, హెచ్‌యూఎల్, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, ఇండిగో, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, కొటక్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. పవర్‌గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, మారుతి, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా మెటల్ సూచీ 3 శాతం వరకు పతనం చెందింది. దీంతోపాటు ఐటీ 2.24 శాతం పడిపోగా, పీఎస్‌యూ బ్యాంకింగ్ 2.08 శాతం, కమోడిటీస్ 1.90 శాతం, టెలికమ్యూనికేషన్స్ 1.88 శాతం, ఫోకస్డ్ ఐటీ 1.81 శాతం, బ్యాంకింగ్ 1.42 శాతం వరకు పడిపోయాయి. కేవలం హెల్త్‌కేర్‌కు సంబంధించిన సూచీ లాభాల్లో ముగిసింది. సూచీల్లో 2,794 షేర్లు పతనం చెందగా..1,496 షేర్లు లాభపడ్డాయి. రూపాయి 13 పైసలు డౌన్ రూపాయి పతనం కొనసాగుతున్నది. గ్లోబల్ ఫారెక్స్ మార్కెట్లో అనూహ్యంగా డాలర్‌కు డిమాండ్ ఊపందుకోవడంతో ఇతర కరెన్సీలు ఢీలాపడ్డాయి. ఈ క్రమంలో దేశీయ కరెన్సీ విలువ కూడా మంగళవారం 13 పైసలు కోల్పోయింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.76 వద్ద ముగిసింది. ఉదయం 94.73 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్సేంజ్ రేటు 94.63-94.92 స్థాయిలో కదలాడింది. సోమవారం కూడా రూపాయి 30 పైసలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## బంధన్ బ్యాంక్ ఎఫ్‌డీ రేట్ల పెంపు




సంస్థలకు 65% ముడి సరుకు అక్కడి నుంచే దేశీయ ఫార్మా రంగం.. భారతీయ ఔషధ తయారీ సంస్థలకు 65% ముడి సరుకు అక్కడి నుంచే: నీతి ఆయోగ్ దేశీయ ఫార్మా రంగం.. పొరుగు దేశం ముడి సరుకుపైనే ఎక్కువగా ఆధారపడుతున్నదని నీతి ఆయోగ్ తెలియజేసింది. భారతీయ ఔషధ తయారీ సంస్థలు.. 65 శాతం క్రిటికల్ యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్స్ (ఏపీఐ), కీ స్టార్టింగ్ మెటీరియల్స్ (కేఎస్‌ఎమ్) తదితరాలను చైనా నుంచే దిగుమతి చేసుకుంటున్నాయని మంగళవారం తెలిపింది. దేశంలో పర్యావరణ నిబంధనల్ని పాటించాల్సిన అవసరాలు పెరుగుతున్నకొద్దీ ఉత్పాదక, పరిశోధన-అభివృద్ధి వ్యయాలు కూడా ఔషధ తయారీ రంగంలో బాగా పెరుగుతున్నాయని తమ 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' 8వ ఎడిషన్‌లో నీతి ఆయోగ్ పేర్కొన్నది.దచౌకగా దిగుమతి.. ఔషధాల ఉత్పత్తికి అవసరమైన ప్రధాన ముడి సరుకు దేశంలో తయారు కాకపోవడానికి ముఖ్య కారణం.. ఇక్కడయ్యే అధిక ఖర్చులేనన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. దేశీయంగా తయారయ్యే ముడి సరుకు కంటే సులువుగా, చౌకగా చైనాలో లభిస్తుండటంతో దిగుమతులపైనే మెజారిటీ కంపెనీలు ఆధారపడుతున్నాయంటున్నారు. ఫార్మా ఇండస్ట్రీ కార్యకలాపాలు.. భూ, వాయు, జల కాలుష్యాలకు దారితీస్తుండటం కూడా ఇతర దేశాల నుంచి ముడి సరుకు దిగుమతుల్ని పెంచుతున్నదని ఈ రంగ విశ్లేషకుల మాట. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే లోపభూయిష్టమైన విధానాలు సైతం ఔషధ రంగాభివృద్ధిని అడ్డుకుంటున్నాయని చెప్తున్నారు. పెట్టుబడులపై అనిశ్చితి నెమ్మదించిన ఆవిష్కరణలు, వాటికి వాణిజ్యపరమైన దన్ను లభించకపోవడం.. దేశంలో ఆవిష్కర్తలకు, దీర్ఘకాలిక పెట్టుబడులకు అనిశ్చిత పరిస్థితుల్ని తెచ్చిపెడుతున్నదని నీతి ఆయోగ్ తాజా నివేదిక చెప్పడం గమనార్హం. కాగా, హై-వాల్యూ ఫార్మాస్యూటికల్ సెగ్మెంట్లలో వైవిధ్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదన్నది. అంతేగాక రెగ్యులేటరీ విధానాల్లో పారదర్శకత, మెరుగైన విద్యా వ్యవస్థ, బలమైన పరిశ్రమ.. లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో సాంకేతిక పరివర్తనకు దోహదం చేయగలవని సూచించింది. అప్పుడే పరిశోధన సహకారం, స్టార్టప్ ఇంక్యుబేషన్‌కు మార్గం సుగమం కాగలదన్నది. ఔషధ రంగంలో పరిమాణంపరంగా బాగానే ఉన్న భారత్.. విలువపరంగానూ పెరుగాల్సిన అవసరం ఉన్నదని తాజా నివేదిక విడుదల సందర్భంగా నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ లహ్రీ వ్యాఖ్యానించారు.

## భీమ్ పేమెంట్స్ మూడింతలు




ప్రభుత్వరంగ సంస్థ భీమ్ పేమెంట్స్ యాప్ లావాదేవీలు మూడింతలు అయ్యాయి. జూన్ 2025 నుంచి మే 2026 వరకు ఈ యాప్ ద్వారా జరిపే ఆర్థిక లావాదేవీలు మూడింతలు పెరిగినట్టు ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ వెల్లడించింది. గతేడాది జూన్‌లో 79.64 మిలియన్ల లావాదేవీలు జరుగగా..ఈసారి మే చివరినాటికి ఇవి 244 మిలియన్లకు చేరుకున్నాయని ఎన్‌బీఎస్‌ఎల్ ఎండీ, సీఈవో లలితా నటరాజ్ తెలిపారు. మొత్తం లావాదేవీల విలువ రూ.26,952 కోట్లుగా నమోదైందన్నారు. ప్రస్తుతం అందిస్తున్న ఆర్థిక సేవలకుగాను క్రెడిట్ కార్డు, డిజిటల్ రుణాలు, ఇతర రుణాల సేవలను కూడా త్వరలో ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. దేశవ్యాప్తంగా జరిగిన లావాదేవీల్లో తెలంగాణ వాటా 23.9 శాతంగా ఉన్నదన్నారు.

# ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ వెండితెర ఎంట్రీ

గ్రాండ్‌గా 'వెంకట్రామయ్య గారి తాలూకా' టీజర్ లాంచ్ దినేష్ కుమార్ హీరోగా, ప్రముఖ నటుడు ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమవుతున్న చిత్రం 'వెంకట్రామయ్య గారి తాలూకా' టీజర్, పాటల ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. దినేష్ కుమార్ హీరోగా, ప్రముఖ నటుడు ఈటీవీ ప్రభాకర్ కుమార్తె దివిజ ప్రభాకర్ హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమవుతున్న చిత్రం 'వెంకట్రామయ్య గారి తాలూకా' టీజర్, పాటల ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. సతీష్ ఆవాల దర్శకత్వంలో కోమలి క్రియేషన్స్ బ్యానర్‌పై కోమలి మహేందర్ తొట్టె, సోమేష్ సారిపల్లి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూలై 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. విడుదలైన టీజర్, పాటలకు ప్రేక్షకులతో పాటు సినీ పరిశ్రమ వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. మానవ సంబంధాలు, తల్లిదండ్రుల విలువ, కుటుంబ బంధాలు, ఫాదర్ సెంటిమెంట్ ప్రధానాంశాలుగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తుందని చిత్రబృందం తెలిపింది. ప్రస్తుత సమాజంలో డబ్బు చుట్టూ తిరుగుతున్న మానవ సంబంధాలు, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను హృద్యంగా ఆవిష్కరించిన కుటుంబ కథా చిత్రమిది. ఈ సినిమాలో మురళీధర్ గౌడ్, సుధ కీలక పాత్రలు పోషించారు. ఈటీవీ ప్రభాకర్ మాట్లాడుతూ ముత్యాల సుబ్బయ్య గారి చిత్రాలను గుర్తు చేసే గొప్ప కథ ఇదని, నాన్న గొప్పతనం, తల్లిదండ్రుల విలువను ఎంతో హృద్యంగా చూపించారని అన్నారు. డాక్టర్ అవుతుందనుకున్న తన కుమార్తె దివిజ ఈ సినిమాతో నటిగా పరిచయమవుతోందని తెలిపారు. దర్శకుడు సతీష్ ఆవాల మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో పెద్దలకు గౌరవం ఇవ్వడం గొప్ప సంప్రదాయమని, కుటుంబాల్లో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ఈ సినిమా చూపిస్తుందని అన్నారు. నిర్మాతలు కోమలి, మహేందర్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో చూసిన అనుభవాలను ఈ సినిమాలో చూపించామని, సినిమా చూస్తున్నంతసేపు కంటతడి పెట్టకుండా ఎవరూ బయటకు రారని అన్నారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ అందించిన ఆరు పాటలు ప్రేక్షకుల హృదయాలను తాకుతాయని తెలిపారు.



హీరో దినేష్ కుమార్, హీరోయిన్ దివిజ ప్రభాకర్‌తో పాటు కాశి విశ్వనాథ్, సెల్వరాజ్, మిర్చి మాధవి, జబర్దస్త్ సత్యశ్రీ తదితరులు నటించారు.

# రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం




'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.

# డెడ్లీ డాక్టర్‌గా రజనీకాంత్




అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్టు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో రజనీకాంత్ స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి అభిమానులను ఫిదా చేస్తున్నాయి. డాక్టర్ కోట్‌లో స్టెతస్కోప్‌తో, సీరియస్ లుక్‌లో తలైవా లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ధర్మన్' టైటిల్ మేకింగ్ వీడియో విడుదల ఙష్ఘుతీఝఅ । అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రంవిజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం న్యాయం కోసం ఏ స్థాయికైనా వెళ్లే డాక్టర్‌గా రజనీకాంత్ ఈ సినిమాలో కనిపిస్తారని టాక్. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారని సమాచారం. మీదకు వెళ్లనుంది. రజనీ మార్క్ యాక్షన్, డైలాగ్స్, ఎమోషన్‌తో పాటు సామాజిక అంశాలను టచ్ చేసే కథతో ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.

# అందర్నీ మెప్పించే 'సూపర్ సుబ్బు

నెట్‌ఫ్లిక్స్ తన తొలి తెలుగు ఒరిజినల్ కామెడీ సిరీస్ 'సూపర్ సుబ్బు' ట్రైలర్‌ను విడుదల చేసింది. మల్లిక్ రామ్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ జూలై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ,' సాధా రణంగా ప్రజలు మాట్లాడటానికి సంకోచించే అం శాన్ని హాస్యం, హృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో చెప్పే ప్రయత్నం చేశాం. సుబ్బు ఒక సమస్యను పరిష్కరిం చాలనుకుని చివరికి మరిన్ని సమస్యల్లో చిక్కు కుంటాడు. ఉద్యోగ సమస్యలు, ప్రేమలో ఎదురయ్యే ఇబ్బందులు, కుటుంబ ఒత్తిళ్లు, గ్రామస్తులతో వచ్చే అపార్థాలు మరింత వినోదాత్మకంగా ఉంటాయి. మాకి పూర్‌లోని ప్రతి పాత్ర ప్రత్యేకం అని తెలిపారు. 'హాస్యంతో పాటు మానవ సంబంధాలు, అంగీకారం, పరస్పర అవగాహన వంటి అంశాలను ఎంతో అందంగా చెప్పిన కథ ఇది– అని మిథిలా పాల్కర్ చెప్పారు. మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ రచించిన ఈ సిరీస్‌ను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతి నిర్మించారు. గెటప్ శ్రీను, మానసా చౌదరి, జీవన్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషించారు. సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ రచించిన ఈ సిరీస్‌ను చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. విజయనగరం నేపథ్యంతో రూపొందిన



ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. మాకి పూర్‌లోని ప్రతి పాత్ర ప్రత్యేకం అని తెలిపారు. 'హాస్యంతో పాటు మానవ సంబంధాలు, అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ. కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com